# భయం గుప్పిట్లో తండాలు

## మరో 8 మంది అరెస్టు

**దుద్యాల్, నవంబర్ 17, ప్రభాతవార్త:** దుద్యాల మండలంలోని లగచర్ల, రోటిబండ తండా, పులిచెర్లకుంట తండాలలో ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి ఇల్లు వదిలి పారిపోయారు. అక్కడక్కడ ముసలి వాళ్లు పిల్లలు మాత్రమే కనబడుతున్నారు. పోలీసులు ఎప్పుడూ ఎవరిని అరెస్టు చేస్తారోననే భయంతో బిక్కుబిక్కుమంటున్నారు. శనివారం ఉదయం లగచర్ల,రోటిబండ తండా, పులిచెర్లకుంట తండాలలో పోలీసులు మరో 8 మందిని అరెస్టు చేసినట్లు సమాచారం. ఇప్పటివరకు 29 మందిని అరెస్టు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. మిగతా నిందితులు పరారీలో ఉన్నారని, వారు ఎక్కడున్నారో తెలపాలని కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో పోలీసులు ఆరా తీస్తున్నారు. పరారీలో ఉన్న నిందితులను పట్టుకోడానికి పోలీసులు ప్రత్యేక బృందాల ద్వారా గాలిస్తున్నారు. బిఆర్ఎస్, సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు లగచర్ల గ్రామాన్ని సందర్శించనున్నారనే సమాచారంతో పోలీసులు మోహరించారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# భాధిత కుటుంబాన్ని పరామర్శించిన చీఫ్‌విఫ్, ఎమ్మెల్యే

**పెద్దేముల్, నవంబరు 17, ప్రభాతవార్త:** బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ చీఫ్‌విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి పరామర్శించారు. పెద్దేముల్ మండలం మారెపల్లి గ్రామానికి చెందిన మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు పి.బలవంతురెడ్డి మాతృమూర్తి పద్మమ్మ మృతిచెందడంతో ఆదివారం పట్నం మహేందర్‌రెడ్డి, బుయ్యని మనోహర్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అధైర్యపడొద్దని అండగా ఉంటామని బలవంతురెడ్డికి భరోసా కల్పించారు. భాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తంరావు, డిఎల్‌డిఏ మాజీ చైర్మెన్ పి.నారాయన్‌రెడ్డి,తాండూరు మార్కెట్ కమిటి చైర్మెన్ పి,బాల్‌రెడ్డి,కోటపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి ధారాసింగ్, నాయకులు జీతేం దర్‌రెడ్డి, రుద్రారం పి.మహిపాల్‌రెడ్డి, ఉప్పరి మల్లేశం, డివై నర్సిములు, ఇందురు ప్రకాష్, పట్లోల్ల విజయకుమార్, ఉప్పరి రవి, సర్ధార్‌ఖాన్ తదితరులు ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి తండ్రి విఠల్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి బలవంతురెడ్డిని ఓదార్చారు.

# లేని మార్కెట్‌కు కమిటీ దేనికోసం?

## మార్కెటైనా ఏర్పాటు చేయండి.. కమిటీనైనా రద్దు చేయండి



ఇటీవల నియామకమైన మార్కెట్ కమిటీ పాలక వర్గం (ఫైల్)

**నవాబుపేట నవంబర్ 17 ప్రభాతవార్త:** మండల ప్రజలకు వ్యవసాయ మార్కెట్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని గత ప్రభుత్వం మండలానికీ వ్యవసాయ మార్కెట్‌ను మంజూరి చేసింది. ఈ నేపథ్యంలో మార్కెట్ నిర్వహణ లేకుండానే పాలక మండలిని కూడా నియమించింది. ఆలీ లేదు సూలు లేదు అల్లుడి పేరు సోమలింగం అన్న ఛందంగా మార్కెట్ నిర్వహా లేకుండానే మార్కెట్ కమిటీ నియమించతో పదవులు అలంకార ప్రాయంగా మారాయి. పాలక మండలి రైతులకు ఏలాంటి సేవలు అంధించకుడానే పదవికాలం కూడా గడిచిపోయింది. ఇటీవల మరో కమిటీని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీ కూడా అలంకార ప్రాయం కాకుండా మండల కేంద్రంలో మార్కెట్ యార్డు నిర్మాణం చేయించి రైతులకు స్థానికంగా మార్కెట్ సేవలు అంధించేవిధం గా చర్యలు తీసుకో వాల్సిన అవసరం ఉంది. మండల కేంద్రం ఒకనాడు ప్రధాన వాణి జ్య కేంద్రంగా విరాజిల్లింది. ప్రతి శుక్రవారం ఇక్కడ సంత నిర్వహిం చేవారు. చుట్టూ 20 గ్రామాల ప్రజలు ఇక్కడికి చేరుకుని వారికి కావాల్సిన నిత్యవసర వస్తువులు కొనుగోలు చేసుకునేవారు. క్రమేపి రవాణ వ్యవస్థ బలపడటంతో ఇక్కడి ప్రజలు సమీప సంతలకు వెళ్ళి కావాల్సిన వస్తువులను తెచ్చుకోవడానికీ అలవాటు పడ్డారు ఈ నేపథ్యంలో స్థానిక సంత రోజురోజుకు కనుమరుగైయింది. ఇక్కడ వ్యాపరాలు చేసే వ్యాపారులు నేటి జిల్లా కేంద్రం వికారాబాద్‌కు మ కాం మార్చారు. దీంతో సంత పూర్తిగా నిర్వీర్యమైయింది. నాటి నుండి స్థానిక వ్యాపారులు దివాల తీశారు. జీవనాధారం కోసం ఆ యా పనులు చేసుకుంటూ బ్రతుకులు వెల్లదీయడం అలవరుచుకు న్నారు. కొందు చిరు వ్యాపారలు చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్నా రు. అయితే ప్రభుత్వం మార్కెట్‌ను మంజూరి చేసిన విషయం తెలి యడంతో స్థానిక ప్రజలు కొంత సంతోషానికీ లోనైయ్యారు. మం డల కేంద్రానికి పూర్వవైభవం రానుందని మన బతుకులు భాగుపడతాయని సంబుర పడ్డారు. ఏలాంటి వ్యాపరాల నిర్వహణ లేకపోవడంతో నిరాశకు గురైనా వారు నేటికి ఆశాభావంతోనే ఉన్నారు. ఎందుకంటే మండల కేంద్ర ప్రజలకు వ్యాపారమే తప్ప మ రో జీవనాధారం లేదు. గ్రామంతో కలిపి 60 ఆకరాల భూమి మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజలు పరాన్న జీవులు గానే ఉన్నారు. ప్రభుత్వం మార్కెట్ యార్డు నిర్మాణం చేయించడం తోనే జీవితాలు మెరుగుపడతాయని వారు నమ్ముతున్నారు. మార్కెట్ నిర్వహణతో స్థానిక ప్రజల జీవన విధానంలో మార్పు రావడమే కాకుండా మండల రైతులకు మార్కెట్ సేవలు అందు బాటులోకి రానున్నాయి. కొన్నాళ్ళు మండల రేంద్రంలో ప్రతి శనివా రం మేకల సంత నిర్వహించారు. దాని అభివృద్ధికోసం అధికారులు కాని, ప్రజాప్రతినిదులు కానీ పట్టించుకోక పోవడంతో మేకల సంత కూడా సద్దుమనిగింది. మండల రైతులు సహితం వారు పండించిన పంటలను వికారాబాద్ వ్యవసాయ మార్కెట్‌కు తరలించి విక్రయించుకుంటున్నారు. ఈ మార్కెట్‌కు ఇక్కడి నుండే అధికంగా ధాన్యం చేరుతోంది. లాభాలు అక్కడి వ్యాపారులకు దక్కుతున్నాయి. మార్కెట్ నిర్వహణ స్థానికంగా నిర్వహించడంతో స్థానిక వ్యాపారులకు ఉపాధి లభిస్తోందని పరిశీలకులు భావిస్తున్నారు. వారితో పాటు ఇతరులకు కూడా ఉపాధి లభిస్తోందని అంటున్నారు. ప్రభుత్వం ఈ విషయంలో సత్వర చర్యలు తీసుకోవాలని మండల రైతులు, మండల కేంద్రం ప్రజలు కోరుతున్నారు. నేని పక్షంలో మార్కెట్ కమిటీని రద్దు చేయాలని సూచిస్తున్నారు.

# ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు విజయవంతం చేయాలి : కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** ప్రజాపాలన ప్రజా విజయోత్స వాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన యేదాది పూర్తయిన సందర్భం గా జిల్లాలో ప్రజాపాలన కళా యాత్రను తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే నవంబర్ 19 నుండి డిసెంబర్ 7 వరకు ప్రజాపాలన కళాయాత్ర చేపట్టాలని ప్రభుత్వం సంకల్పిం చడం జరిగిందని, దీనికి సంబంధించి సన్నాహక ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా యంత్రాంగం, జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో పని చేస్తున్న సాంస్కృతిక సారథి కళాకారులచే జిల్లాలోని పెద్ద గ్రామ పంచాయితీలలో ఈ నెల 19వ తేదీ నుండి డిసెంబర్ 7 వరకు గ్రామాల్లో తిరుగుతూ ఆరు గ్యారంటీలపై అవగాహన కల్పిస్తూ ప్రజాపాలన ప్రజా విజయో త్స వాలు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. ఈ నెల 19వ తేదీ నుండి ప్రారంభమయ్యే విజయో త్స వాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

### కొడంగల్‌లో రెండు రోజులు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు

తెలంగాణ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పైన కళాయాత్ర బృందం ప్రొఫెసర్ అలేఖ్య పుంజల, అంతడుపుల నాగరాజు రాష్ట్రమంతా పర్యటిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ బృందాలు కొడంగల్ లోని రాఘవేంద్ర గార్డెన్ నందు ఈ నెల 18న సోమవారం సాయంత్రం 6 గంటలకు ప్రొఫెసర్ అలేఖ్య పుంజల బృందంచే ప్రజా విజయోత్స వాల కార్యక్రమాన్ని నిర్వహిస్తారని పేర్కొన్నారు. డిసెంబర్ 7న అంతడుపుల నాగరాజు బృందంచే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లా యంత్రాంగం, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ విజయోత్స వాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య తిథిగా విచేస్తారని తెలిపారు. పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డిలతో పాటు శాసన సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు.

# పూర్తయిన మెథడిస్ట్ క్రిస్టియన్ జాతర



ఏసుక్రీస్తు శిలువ వద్ద ప్రార్థన చేస్తున్న భక్తులు

**ధారూరు, నవంబర్ 17, ప్రభాతవార్త :** మండల పరిధిలో ధారూర్ స్టేషన్ దోర్నాల గ్రామాల మధ్య ఉన్న మెథడిస్ట్ క్రిస్టియన్ చర్చ్ జాతర ఆదివారం తో పూర్తయింది. ఈ జాతరకు తెలంగాణ రాష్ట్రమే కాకుండా మహారాష్ట్ర కర్ణాటక తో పాటు వివిధ రాష్ట్రాల ఎంచి, దక్షిణ కొరియా నుంచి సైతం భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కొందరు భక్తులు ద్విచక్ర వాహనం, కారుతో వస్తే మరికొందరు కాలినడకతో మొక్కు తీర్చుకోవ డానికి చర్చికి వచ్చారు. బిషప్‌లు డేనియల్, కర్కారే ఆధ్వర్యంలో ప్రార్థన నిర్వహించారు. జాతరకు చివరి రోజు కావడంతో లక్షలలో భక్తులు వచ్చారు. భక్తుల కోసం ప్రభుత్వం ప్రత్యేక బస్సులు, ట్రైన్ల సౌకర్యం కల్పించింది. జాతర మొదటి రోజు నుంచి చివరి రోజు వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని నిర్వాహకులు తెలిపారు. 102 వ మెథడిస్ట్ క్రిస్టియన్ జాతర ప్రశాంత వాతావరణంలో జరపడానికి సహకరించిన అధికారులకు ఇతర సిబ్బందికి నిర్వాహకులు మార్క్, గాబ్రియేల్ ధన్యవాదాలు తెలిపారు.

# మొదటి రోజు గ్రూప్-3 పరీక్ష ప్రశాంతం



ఎస్ఏపీ కళాశాల పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్,నవంబర్ 17, ప్రభాతవార్త:** వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గ్రూప్-3 మొదటి రోజు పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. ఇందులో భాగంగా పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సందర్శించారు. ఆదివారం శ్రీ అనంత పద్మనాభ ఆర్ట్స్, సైన్స్ అండ్ కామర్స్ కళాశాల, సిద్ధార్థ బాలికల జూనియర్ కళాశాలలో జరుగుతున్న పరీక్ష కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష నిర్వహణ గదులను, వైద్య, ఇతర సౌకర్యాలను కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లా సూపరింటెండెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమును పరిశీలించి పరీక్ష కేంద్రాలకు తరలించే ప్రక్రియను సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద కలెక్టర్‌తో పాటు జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్డీఓ వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

### మేడ్చల్ జిల్లాలో..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 17, ప్రభాతవార్త**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న గ్రూపు-3 పరీక్షలు ఆదివారం ప్రారంభమైనాయి. జిల్లాలో గ్రూపు-3 పరీక్షలు ఆదివారం ఉదయం ఒక పేపర్, మధ్యాహ్నం ఒక పేపర్ పరీక్షలు జరిగాయి. సోమవారం ఉదయం మరో పేపర్ పరీక్షలు జరుగనున్నాయి. రెండు

**పరీక్ష కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్లు**

రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ పరీక్షల కోసం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ 115 గ్రూపు-3 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగింది. ఈ పరీక్షలు ప్రశాంతంగ జరగటానికి జిల్లా అధికార యంత్రాంగం పకడ్బంధీగ ఏర్పాట్లు చేసింది. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. అయితే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న గ్రూపు-3 పరీక్షల కేంద్రాన్ని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సందర్శించి తనిఖీ చేశారు. ఆదివారం మేడ్చల్ జిల్లా పరిధిలోని కూకట్‌పల్లి ప్రాంతంలోని డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని, అవినాశ్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను కలెక్టర్ గౌతమ్ సందర్శించి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగ పరీక్షలు ప్రశాంతంగ జరుగుతున్నాయన్నారు. పరీక్షల నిర్వాహణను సందర్శించి ఆయన పరిశీలించారు. ఆయా గ్రూపు-3 పరీక్షా కేంద్రాల్లోని గదులను తిరిగి పరీక్షల నిర్వాహణ తీరును పరిశీలించారు. పరీక్షల ఏర్పాట్ల గురించి సంబంధిత అధికారులను అడిగి కలెక్టర్ గౌతమ్ తెలుసుకున్నారు. ఆయన ఆ రెండు చోట్ల ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను కలెక్టర్ సందర్శించి పరిశీలించి తనిఖీలు చేశారు.

### పరీక్షా కేంద్రాలను సందర్శించి తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్

మేడ్చల్ జిల్లా పరిధిలోని అల్వాల్‌లో ఏర్పాటు చేసిన గ్రూపు-3 పరీక్షా కేంద్రాలను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సందర్శించి తనిఖీ చేశారు. ఆదివారం మేడ్చల్ జిల్లాలోని అల్వాల్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన శ్రీచైతన్య జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని, ఆ తరువాత ఆదర్శ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను ఆయన సందర్శించి పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లను సంబంధిత అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు ప్రశాంతంగ జరగాలని, అన్ని ఏర్పాట్లు చేయటం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను పరీక్షా సమయాల్లో మూసివేయటం విషయంపై సంబంధిత అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు.



మేడ్చల్ జిల్లా పరిధిలోని కూకట్‌పల్లిలో ఏర్పాటు చేసిన టిపిఎస్‌సి గ్రూపు-3 పరీక్షా కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేసిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ దృశ్యం



మేడ్చల్ జిల్లా పరిధిలోని అల్వాల్‌లో ఏర్పాటు చేసిన గ్రూపు-3 పరీక్షా కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సందర్శించి తనిఖీలు చేసిన దృశ్యం

# కెటిఆర్‌ను వెంటనే అరెస్టు చేయాలి

## భీఖ్యా నాయక్, హన్మా నాయక్



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**కడ్తాల్ నవంబర్ 17, ప్రభాత వార్త:** కడ్తాల్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీచ్యా నాయక్ ఆధ్వర్యంలో గిరిజిన నాయకులు డిసిసి ప్రధాన కార్యదర్శి భీఖ్యా నాయక్, గిరిజన సేవా సంఘం అధ్యక్షులు హన్మా నాయక్, నాయకులు మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గంలోని ఫార్మా కంపెనీ కోసం భూసేకరణలో భాగంగా లగచర్ల గ్రామ ఘటనలో కేటీఆర్ భూసేకరణలో భూమిలేని బీఆర్ఎస్ పార్టీ వ్యక్తులు ప్రవేశించి గిరిజన రైతులను రెచ్చగొట్టి ఉసిగోల్పి కలెక్టర్, అధికారులపై దాడి చేయించడం కేసులో ఇరికించడం దారుణమని అన్నారు. కొడంగల్‌ను 2018 లో కేటీఆర్ దత్తత తీసుకొని కృష్ణ జలాలతో కాళ్ళు కడుగుతా అని జనాన్ని నమ్మించి అధికారంలోకి వచ్చి కొడంగల్ నియోజకవర్గాన్ని పట్టించుకోని పాపాన పోలేదని అన్నారు. కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక ఇలాంటి ఇలాంటి దాడి చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో భూసేకరణకు 100 శాతం రైతులు భూమి ఇవ్వడానికి ఒప్పుకున్నారని కానీ కొంత మంది రైతులకు కేటీఆర్ మరియు బీఆర్ఎస్ నాయకులు డబ్బు ఆశతో ఒత్తిడితో రెచ్చగొట్టి కావాలనే అధికారులపై హత్యాయత్నానికి ప్రయత్నం చేశారన్నారు. లగచర్ల గ్రామ గిరిజన రైతులందరూ అమాయకులని వాళ్లను కావాలనే డబ్బు ఆశతో రెచ్చగొట్టి అధికారులపై దాడులకు ఉసిగొల్పేలా చేసిన కేటీఆర్ ను మరియు బీఆర్ఎస్ నాయకులను వెంటనే శిక్షించాలని కోరారు. లగచర్ల గ్రామంలో రైతుల పేరుతో భూమి లేని బిఆర్ఎస్ నాయకులు పక్కా ప్లాన్ ప్రకారంతో కలెక్టర్ గారిపై మరో ఇతర అధికారులపై దాడి చేయించారన్నారు. రాష్ట్రంలో అధికారం పోయిందని అక్కస్సుతో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడమే పనిగా బీఆర్ఎస్ నాయకులు పని చేస్తున్నారన్నారు. ప్రజల తరపున పోరాడాల్సిన ప్రతిపక్షం అమాయక ప్రజల జీవితాలతో ఆడుకోవడం దురదృష్టకరమన్నారు. గత 10 సంవత్సరాలలో అధికారాన్ని అనుభవించి ధర్నాలకు నిరసనలకు అనుమతులు ఇవ్వనివారే ఈరోజు ధర్నాలు చేస్తుంటే హాస్యాస్పదమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, కుట్రలు కుత్తాత్రాలతో ప్రభుత్వాన్ని అస్థిరపరిచే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి దాడి చర్యలను ఆపకపోతే భవిష్యత్తులో తీవ్రమైన పరిణామాలను ఎదుర్కొంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ మండల అధ్యక్షులు లక్ష్మయ్య, ఎస్సీ సెల్ బ్లాక్ అధ్యక్షులు రామకృష్ణ, బిక్షపతి, లకృతి నాయక్, మల్లయ్య, నరేందర్, మోత్యా నాయక్, బలరాం నాయక్, రమేష్ నాయక్, నరేష్ నాయక్, దేవ్లా, సేవ్యా మరియు ఇతర గిరిజన, హరిజన నాయకులు ఉన్నారు



# కీసరగుట్టలో ఘనంగా కార్తీక మాసోత్సవాలు

**కీసర,నవంబరు17,ప్రభాతవార్తః** కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వస్వామి ఆలయంలో కార్తీక మాసోత్స వాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం సెలవు దినం కావడంతో స్వామివారిని దర్శించుకోవడానికి నగరం నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. తేనే,ఆవు పాలు,పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఒకవైపు శివనామస్మరణం,మరోవైపు సత్యనారాయణ వ్రతాలు,కార్తీక దీపాలు వెలిగించడం,శివలింగాలకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించడంతో కీసరగుట్ట భక్తులతో కొలాహలంగా మారింది.భక్తులు క్యూలైన్లలో శివనామస్మరణ చేసుకుంటూ స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ పరిసరాలు ఓం నమః శివాయ,హరహర మహదేవ అంటూ శివనామస్మరణతో మారుమ్రోగాయి.భక్తులు దీపాలు వెలిగించి కొబ్బరికాయలు కొట్టి తమ కోరికలను తీర్చాలంటూ కోరుకున్నారు.ప్రధాన గుట్టపై ఉన్న శివలింగాలకు అభిషేకాలు,పూజలు చేశారు.కార్తీక మాసోత్స వాల్లో ప్రత్యేక పూజల్లో భాగంగా అర్చకులు శ్రీ రామలింగేశ్వరుడికి నానావిధ పత్రిపూజ నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ చైర్మన్ తటాకం నాగలింగం శర్మ,ఈఓ కట్టా సుధాకర్‌రెడ్డిలు తెలిపారు.

# నేడు ప్రజావాణి రద్దు

**వికారాబాద్,నవంబర్ 17, ప్రభాతవార్త:** ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం గ్రూప్-3 పరీక్షల నేపథ్యంలో రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయం గమనించి సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి రావద్దని తెలిపారు. తిరిగి యధావిధిగా మళ్ళీ వచ్చే సోమవారం ప్రజా వాణి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

# వరి కొయ్యలను దహనం చేయొద్దు..

## మేడ్చల్ జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 17, ప్రభాతవార్త**

వరి కోతలు పూర్తి తరువాత వరికొయ్యలను దగ్దం (కాల్చవద్దు) చేయవద్దని దీని వల్ల భూసారం దెబ్బతిని నష్టాలు వస్తాయని రైతులు గమనించాలని మేడ్చల్ జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ స్పష్టం చేశారు. ఆమె ఈ విషయంపై మాట్లాడుతూ వరికోతలు పూర్తి అయిన తరువాత వరి కొయ్యలను కాల్చివేయవద్దని, చేస్తే పర్యావరణంకు, భూసారంకు హాని కల్గుతుందని అన్నారు. వరి కొయ్యలను కాల్చకుండ నేలలో కలపటం వల్ల సేంద్రీయ ఎరువు పదార్థంగ మారి భూసారాన్ని పెంచుతుందన్నారు. కంపోస్టులో తయారిలో ఉపయోగించాలని, పశువులకు మేతగా ఉపయోగించాలన్నారు. మల్చింగ్ చేయటం వల్ల నేల తేమను కాపాడుతుందని అన్నారు. వరి కొయ్యలను కాల్చితే (తగలబెడితే) ఏర్పడే నష్టాలను ఆమె వివరించారు. వరి కొయ్యలను కాల్చటం వల్ల వాయు కాలుష్యం ఏర్పడుతుందన్నారు. కాల్చటం వల్ల మట్టిలో నీటి నిల్వ సామర్థ్యం తగ్గుతుందన్నారు. నేలలోని పోషకాలు భవిషత్ పంటల కోసం అందుబాటులో ఉండవన్నారు.రైతులు వరి కొయ్యల అవశేషాలను కాల్చకుండ భూమి ఆరోగ్యం మెరుగు పడేలా పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా చూయాలని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ కోరారు.

# నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి రద్దు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 17, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ గ్రూపు-3 పరీక్షలు సోమవారం వరకు జరుగుతున్నందున, కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా ప్రజలు గమనించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ కోరారు. జిల్లా అధికార యంత్రాంగం,జిల్లా అధికారులు అందరు కూడ పరీక్షల నిర్వాహణలో విధులు నిర్వహిస్తున్నందున సోమవారం జరిగే ప్రజావాణిని రద్దు చేసినట్లు జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ గౌతమ్ సూచించారు.

### నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**శామీర్‌పేట, నవంబరు 17, ప్రభాతవార్త** శామీర్‌పేట విద్యుత్ సెక్షన్ పరిధిలోని దేవరయాంజాల్ ఫీడర్, తూంకుంట ఫీడర్‌ల పరిధిలోని, శామీర్‌పేట సబ్‌స్టేషన్ పరిధిలో వివిధ గ్రామాల్లో ప్రధానంగ శామీర్‌పేట గ్రామంలో, గ్రామ పరిధిలోనూ వివిధ కాలనీలు,వివిధ ప్రాంతాల్లోనూ సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని శామీర్‌పేట విద్యుత్ ఎఇ రాఘవేందర్‌రావు పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా సోమవారం ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు చెట్ల కొమ్మల తొలగింపు పనుల కారణంగ విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని అన్నారు.

# కలెక్టర్‌కు భద్రత పెంపు



జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్, నవంబర్ 17, ప్రభాతవార్తః** జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్‌కు భద్రతను పెంచుతూ సంబంధిత అధికారులు ఉత్తర్వు లు జారీ చేశారు. కోడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండలం లగచర్లలో కలెక్టర్‌పై జరిగిన దాడీ ఘటనను ఉద్దేశించి కలెక్టర్‌కు ఇద్దరు వ్యక్తిగత భధ్రత సిబ్బందిని అదనంగా పెంచినట్లు అధికారులు తెలిపారు. గతంలో ఇద్దరు ఉండగా, మరో ఇద్దరు భధ్రతా సిబ్బందిని నియమించారు.

# వైన్ షాప్‌లో దొంగతనం

**ఆమనగల్లు, నవంబర్17,ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణ సమీపంలోని కల్వకుర్తి రోడ్ దిక్కులో ఉన్న శ్రీనివాస వైన్స్ దుకాణంలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. రోజూ మాదిరిగానే శనివారం రాత్రి దుకాణం నిర్వహకులు తాళాలు వేసి వెళ్లిపోగా, అదే రోజు రాత్రి దుకాణం పైకప్పు ధ్వంసం చేసి లోపలికి ప్రవేశించి దొంగతనానికి పాల్పడ్డారు. నిర్వహకులు ఆదివారం ఉదయం దుకా ణం తెరిచి చూడగా దొంగతనం జరిగినట్లు గుర్తిం చారు. రూ. 1.5లక్షలు, కొంత మద్యం దొంగతనానికి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై బి. వెంకటేశ్ ఆధ్వర్యంలో పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిసరాలను పరిశీలించారు. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# పోలీసుల వేధింపులతో వృద్ధురాలికి గుండె పోటు

**దుద్యాల్,నవంబర్ 17, ప్రభాతవార్త:** పోలీసుల వేదింపులు వృద్ధురాలు గుండేపోటుకు గురైన సంఘ టన మండల పరిధిలోని పులిచెర్లకుంట తండాలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన డాకిడి బాయికి చెందిన 6 ఎకరాల భూమి ఫార్మా కంపనీ ఏర్పాటులో పోయే అవకాశం ఉంది. ఈ నెల 11న లగచెర్ల గ్రామంలో అధికారులపై జరిగిన దాడిలో భాగంగా పోలీసులు లగచెర్ల, రోటిబండ తండా, పులిచెర్లకుంట తండాలో దాడికి పాల్పడిన వారి కోసము ప్రతినిత్యం పోలీసులు గాలింపు చర్యలు చేపడుతున్నారు. గ్రామాల్లోని భూములు కోల్పోతున్న వారి ఇళ్లను పరిశీలిస్తూ అనుమానితులుగా ఉన్న వారి కుటుంబ సభ్యులను భయాందోళనకు గురి చేస్తున్నారు. ఇందులో భాగంగానే డాకిడి బాయి కుమారులను కూడ అనుమానితులుగా పోలీసులు భావించి..మీ కుమారులు ఎక్కడున్న రప్పించు అని వృద్ధురాలిని పోలీసులు వేధించారు. దీంతో తన కుమారులను పోలీసులు ఏం చేస్తారో అని అందోళనకు గురై డాకిడి బాయి అన్నం తినడం మానేసింది. శుక్రవారం పోలీసులు మీ కుమారుల జాడ తెలపాలని గట్టిగా అడగడంతో..ఆమే పూర్తిగా ఆందోళనకు గురై శుక్రవారం అర్ధరాత్రి ఒక్క సారిగా గుండెపోటు వచ్చింది. ఇది గమనించిన స్థానికులను డాకిడి బాయిని చికిత్స నిమిత్తం నగరంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పంధించి అమాయకులైన వారిని వేదింపులకు గురి చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నారు.


నృత్యప్రదర్శనలు నిర్వహించిన దృశ్యం

## సనాతన ధర్మానికి ప్రతీకలు భారతీయ నృత్యాలు

### -విశ్రాంత న్యాయమూర్తి బూర్గుల మధుసూదన్

**చిక్కడపల్లి, నవంబరు 17 ప్రభాతవార్త:** సనాతన ధర్మానికి ప్రతీకలు భారతీయ నృత్యాలు అని విశ్రాంత న్యాయమూర్తి బూర్గుల మధుసూదన్ అన్నారు. ఆదివారం సాయంత్రం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వైష్ణవి ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో 'కార్తీక నృత్య వైభవం' సందర్భంగా 'శివనంది' పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో నిర్వాహక సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె.వి.రాజేష్, ఎం.ధనరాజ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నాట్యకళాకారులు పి.గీతారెడ్డి, కె.విజయలక్ష్మి, టి.లక్ష్మీదుర్గ, బి.సంతోష్‌గుప్త(ఈషా స్కూల్ ఆఫ్ ఆర్ట్స్), ఆశా సింద్రి(శివశక్తి డ్యాన్స్ అకాడమి), తొర్లికొండకల్యాణీరావు, జి.అంజలి, సరిగా లారెన్స్, ఎల్‌టి.హేమలతలకు పురస్కారాలను అందించి గౌరవించారు. విశిష్ట అతిథిగా సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, తెలుగు విశ్వవిద్యాలయం నృత్యశాఖ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రత్నశ్రీ, ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు నిర్వహించిన సంగీత నృత్యకార్యక్రమాలు అందరిని అలరించాయి.

## బిజెపిని బలోపేతం చేయాలి : శ్యామ్‌సుందర్‌గౌడ్


అడ్డగుట్టలో పర్యటించిన బిజెపి నేతలు

**అడ్డగుట్ట, నవంబరు 17 ప్రభాతవార్త:** బిజెపిని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలని బిజెపి మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి మేకల సారంగపానిలు తెలిపారు. అడ్డగుట్ట డివిజన్‌లో నిర్వహించిన బిజెపి సభ్యత్వం నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సి.హెచ్.కన్నాభిరామ్, గంభీరావ్ పేట్ సాయన్న, జి.నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హోలీ ఫ్యామిలీ చర్చిలో ఘనంగా పస్ట్ హోలీ వేడుకలు

**కంటోన్మెంట్, నవంబర్ 17 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ 7వ వార్డులో ప్రసిద్ధిగాంచిన హోలీ ఫ్యామిలీ చర్చిలో ఆదివారం నిర్వహించిన వేడుకలకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ రెవరెండ్ కార్డినల్ ఆర్చిబిషప్ పూల ఆంథోనిలు పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోమన్ క్యాథలిక్‌లకు అత్యంత పవిత్రమైన పస్ట్ హోలీ వేడుకలన్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న పాల్గొన్న పెద్దలకు, చిన్నలకు దైవ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో చర్చిఫాదర్లు, కోమారెడ్డి మర్రెడ్డి, జాన్ బాస్కో, శ్యాంసంగ్, సూర్యకాంత్, జోసెఫ్, మైఖేల్, కాంగ్రెస్ నేత మురళీ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు అభినందనలు తెలిపిన కాంగ్రెస్ నేతలు...

**కంటోన్మెంట్, నవంబరు 17 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ అభివృద్ధికి రూ. 303 కోట్లు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్‌ను 2వ వార్డుకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరేశ్, బాల్‌రాజ్‌లు ఆదివారం ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రఫీక్,శ్రీను, శంకర్, మూర్తి, సాగర్, సూర్య, శివ,నజీర్, అంజనేయులు,రసీద్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు మైసమ్మ దేవాలయంలో కార్తీక మాసోత్సవం

**చిక్కడపల్లి, నవంబరు 17 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్‌లోని సిద్ద శెట్టి అపార్ట్‌మెంట్‌లో ఉన్న బంగారు మైసమ్మ దేవాలయంలో కార్తీక మాసోత్సవం సందర్భంగా అమ్మవారికి ఆభరణాలను సమర్పించి పూజా కార్యక్రమాలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వన భోజన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బిఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ హాజరయ్యారు. అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు రాకేశ్, ముఠా నరేశ్, అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రామారావు, మూర్తి, జితేందర్, మని, లక్ష్మి, పద్మ, ప్రసన్న పాల్గొన్నారు.

## పేదలకు ఉపయోగం ఉచిత వైద్య శిబిరాలు

**చిక్కడపల్లి, నవంబరు 17 ప్రభాతవార్త:** ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతో ఉపయోగపడుతాయని వాకర్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ రీజినల్ కౌన్సిలర్ ఎస్.మురళీకృష్ణ అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం(హెచ్‌సిఎఫ్) ఆధ్వర్యంలో కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం జరిగింది.ముఖ్యఅతిథిగా హాజరైన మురళీకృష్ణ మాట్లాడుతూ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాల ద్వారా పేదలకు అవసరమైన కంటి అద్దాలను తయారు చేయించి పంపిణీ చేయడం, ఉచితంగా మందులను అందించడం గొప్ప కార్యక్రమం అని అన్నారు. నీటిపారుదలశాఖ విశ్రాంత ఉన్నతాధికారి రాజశేఖర్, వాకర్స్‌క్లబ్ నాయకులు రాజశేఖర్, హెచ్‌సిఎఫ్ కార్యదర్శి కె.వీరయ్య, నాయకులు దామర్ల సైదులు, మోహన్ నాయుడు, శ్రీనివాసరావు, నగేష్, అస్మిత, సంగీత, శ్వేత, లలిత, రాజమౌళి, సుకుమార్, గోపాల్, శంకర్, శంకరయ్య పాల్గొన్నారు.

## నేడు అన్నదానం

**చిక్కడపల్లి, నవంబరు 17 ప్రభాతవార్త:** ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆలిండియా విభాగం ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు నిర్వాహక సంస్థ జాతీయ సలహాదారు కెటికె విఠల్ వివరించారు. సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రి వద్ద తన ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధనక్రాఫ్ సైన్సెస్ అధినేత, మహాసభ గ్లోబల్ ఉపాధ్యక్షుడు పబ్బతి వెంకటరవికుమార్ హాజరై ప్రారంభిస్తారని, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ చీఫ్ అడ్వైజర్, సీల్‌వెల్ కార్పొరేషన్ అధినేత బండారు సుబ్బారావు జన్మదినోత్సవ సందర్భంగా జరిగే ఈ కార్యక్రమంలో మహాసభ ప్రతినిధులు పెద్దసంఖ్యలో హాజరుకావాలని కోరారు.

### బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో

## 'విశాఖ ఫిలిం ఫెస్టివల్-2024'

**చిక్కడపల్లి, నవంబరు 17 ప్రభాతవార్త:** బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఇండియన్ ఫిలిం మేకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న విశాఖ ఫిలిం ఫెస్టివల్-2024లో భాగంగా నిర్వహించిన పోటీల విజేతలను ప్రకటించారు. ఉత్తమ చిత్రంగా దర్శకుడు సాయిసృజన్ పెళ్లూరి నిర్మించిన 'సహస్ర', ఉత్తమ స్క్రీన్‌ప్లే చిత్రంగా తనికెళ్ళ భరణి నిర్మించిన 'డెడ్ ఎండ్', ఉత్తమ దర్శకుడుగా 'క్యూసెరా సెర' దర్శకుడు కె. శివతేజ, ఉత్తమ నటుడుగా 'సాగరవాసి' నటుడు బిడిఎల్.సత్యనారాయణ, ఉత్తమ సహాయనటిగా 'కొత్త జీవితం' చిత్రంలో నటీ విజయదుర్గ ఎంపికైన వారిలో ఉన్నారు. విజేతల వివరాలను అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పులగం రామచంద్రారెడ్డి వెల్లడించారు.


వివరాలు వెల్లడిస్తున్న ఇండియన్ ఫిలిం మేకర్స్ ప్రతినిధులు

# రెవెన్యూ అధికారులు రోడ్డు ఆక్రమణలను అడ్డుకోవాలి



మాట్లాడుతున్న బాచుపల్లి విజయదుర్గ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

**నిజాంపేట్, నవంబరు 17, ప్రభాతవార్త** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బాచుపల్లి మండల పరిధిలోని సర్వే నెంబర్ 51, 52లోగల విజయ దుర్గనగర్ కాలనీలో జరుగుతున్న రోడ్డు ఆక్రమణలను అడ్డుకోవాలని ఆ కాలనీ ప్లాట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జిల్లా కలెక్టర్‌ను, రెవెన్యూ ఉన్నతాధికారులను కోరుతున్నారు. ఆదివారం విజయ దుర్గ నగర్ ప్లాట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొందరు ప్రైవేట్ వ్యక్తులు అర్ధరాత్రి జేసీబీలతో రోడ్డును చదునుచేసి ఆక్రమణలకు పాల్పడుతున్నారని, సర్వే నెంబర్ 48,49కు చెందిన కొందరు బిల్డర్లు పక్క వెంచర్‌కోసం తమకు సంబంధించిన స్థలం నుండి రోడ్డు చదును చేస్తున్నారని ఆరోపించారు. 30 ఏళ్లక్రితం ఇక్కడ ప్లాట్లు వ్యాలిడ్ సేల్‌డీడ్ ప్రకారం కొనుగోలు చేశామని, గతంలో రెవెన్యూ అధికారులు ఇది అసైన్డ్ ల్యాండ్ అని, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేశారని, దీంతో తాము కోర్టును ఆశ్రయిస్తే స్టే ఆర్డర్ ఇచ్చిందన్నారు. సర్వే నంబర్ 51,52లో ఎలాంటి అర్హతలేని థర్డ్‌పర్సన్స్ ఇక్కడ రోడ్ చదును చేసుకొని వెళ్తుంటే వారందరినీ అడ్డుకోవడానికి ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. 1997, 98 పహనీలో వెండర్ శ్రీలక్ష్మీ హౌజింగ్ ఎంటర్ ప్రైజస్ పేరు రెవెన్యూ రికార్డుల్లో మ్యూటేషన్ చేయబడిందని, కాలమ్ 16లో ఇవి ఇళ్ల ప్లాట్లుగా చూపించబడిందని వివరించారు. అప్పటి రికార్డుల ప్రకారం ఇది ప్రైవేటు భూమి అని పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన తామందరం నమ్మి కొనుగోలు చేశామని, కొనుగోలు చేసినప్పుడు మా జతీలు సుమారు రూ. 1000గా ఉండేవని దాంటో నుండి రూ.400 ఈఎంఐలు కడుతూ వచ్చామని తెలిపారు. రాత్రి 12 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు రోడ్డుని చదును చేస్తున్నారని, అడిగిన వారిపై ఈ విధంగా బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2021లో కోర్టును ఆశ్రయించినప్పుడు నోటీసులు ఇవ్వకుండా ఖాళీ చేయించడం చట్టవిరుద్ధమని జడ్జి చెప్పి రిజంప్షన్ ఆర్డర్‌ను కోర్టు క్యాన్సిల్ చేసిందని, రెవెన్యూ అధికారులు వెళ్లి ఆ స్థలాన్ని పరిశీలించి దూ ద నీడ్‌ఫుల్ అని చెప్పి ఆర్డర్ కాపీలో పేర్కొన్నట్లు తెలిపారు.

ఇప్పటివరకు రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ప్రతీ ఒక్కటి తమవద్ద డాక్యుమెంట్ ఎవిడెన్స్ ఉందని, రెవెనూనయ అధికారులు రికార్డులు మార్చుకుంటూ వెళ్లారని, పొజిషన్‌లో ఉన్న తమకకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని, దీంతో గతంలో 2017-07-13న హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు.

### రాష్ట్ర ప్రభుత్వానికి 24 ఎకరాల భూమిని అప్పగించినందుకు

## రక్షణ శాఖ రూ.323 కోట్లు చెల్లించాలి: రామక్రిష్ణ

**కంటోన్మెంట్, నవంబరు 17 ప్రభాతవార్త:** ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం కోసం 24.6 ఎకరాల భూమిని అప్పగించినందుకు రక్షణ శాఖ, కంటోన్మెంట్ భూముల పరిహారం విషయంలో రూ.323 కోట్లు చెల్లించాల్సి ఉందని, ఈ విషయంపై అవగాహన లేక మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడడం సరైంది కాదని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జె.రామక్రిష్ణ తెలిపారు. ఆదివారం మహేంద్రహిల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రక్షణ శాఖకు చెందిన 24.6 ఎకరాల భూమిని అప్పగించినందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.323 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. ఈ నిధులను కేంద్ర ప్రభుత్వ కన్సలిడేటెడ్ ఫండ్‌లో జమ చేయకుండా అంతే విలువకలిగిన భూముల కోసం కెటాయించారన్నారు. ఆ నిధులను కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధికి అప్పగించాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీ ఈటెల రాజేందర్‌ల విజ్ఞప్తిల మేరకు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించారన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ నిధులతోకంటోన్మెంట్ బోర్డు పరిధిలో డ్రైనేజీ, నాలాల అభివృద్ధి జరుగుతుందని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ మేరకు కేంద్ర నుంచి పూర్తి స్థాయిలో అనుమతులు రావాల్సి ఉందన్నారు. ఇందులో కంటోన్మెంట్‌కు రాష్ట్ర ప్రభుత్వం చేసింది ఏమి లేదన్నారు. మంత్రికి అవగాహన లేక ప్రకటించడం సరైంది కాదన్నారు.

## మూసీ పరివాహక బాధితులకు బిజెపి అండ

**చార్మినార్, నవంబరు 17 ప్రభాతవార్త :** మూసీనది బాధితులకు బిజెపి అన్ని విధాల అండగా ఉంటుందని బిజెపి నాయకులు అమర్‌సింగ్ తిలావత్ అన్నారు. పాతబస్తీ చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని పురానా పూల్ దర్వాజ సమీపంలో ఉన్న ప్రగతి నగర్ మూసీ పరివాహక ప్రాంతంలో శనివారం రాత్రి ఆయన నిద్ర చేశారు. ఆదివారం ఉదయం అమర్ సింగ్ తిలావత్,సీనియర్ బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీతో కలిసి పాద యాత్ర నిర్వహించి స్థానికులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి మూసీ బాధితులకు అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రజలు ఎంతో కష్ట పడి ఇండ్లను కట్టుకున్నారని,ఎప్పుడు వచ్చి కూల్చుతారో నని మూసీ బాధితులు భయంతో ఉన్నారని ఆయన తెలియజేశారు.సీనియర్ బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నదని,మూసీ నది తీర ప్రాంతాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాదయాత్ర నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు పవన్ మిశ్ర,మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ,ప్యారసాని వెంకటేష్, పలువు నాయకులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**చార్మినార్, నవంబరు 17 ప్రభాతవార్త :** విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 17వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలు నుంచి మధ్యాహ్నం 12 గంటలు వరకు అన్వర్ మిర్చి,జంగమ్మెట్ ఏబిసి,ఉమర్ కాలనీ ఫీడర్ల పరిధులలో,బాబానగర్,జంగమ్మెట్ ఓహెచ్ 11 కెవి ఫీడర్ పరిధులలో,12 నుంచి 2 గంటలు వరకు,రవీంద్ర నాయక్ ఫీడర్ పరిధిలో 3 నుంచి 5 గంటలు వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు ఫలక్‌నుమా సిబిడి అధికారులు వెల్లడించారు. పాతబస్తీలోని కాజీపుర పంజేషా ఫీడర్ పరిధిలో సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, చందూలాల్ ఫీడర్ పరిధిలో 2 నుంచి 5 గంటలు వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నామని చార్మినార్ సిబిడి ఎడిఈ మహ్మద్ అక్బర్ తెలిపారు.

## ఘనంగా శ్రీసత్యసాయిబాబా జన్మదిన వేడుకలు

**హైదరాబాద్, నవంబరు 17 ప్రభాతవార్త :** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి 99 వ జన్మదిన వేడుకలు వారం రోజుల పాటు జరిగే కార్యక్రమాలు ఆదివారం న్యూనల్లకుంటలోని శివం ప్రాంగణంలో ప్రారంభం అయ్యాయి. ఈ నెల23 తేదీన అద్భుతంగా జన్మదిన కార్యక్రమాలు జరగనున్నాయి. ఆదివారం ఉదయం మహ నగర సంకీర్తనతో 17 పల్లకీలు, 30కిపైగా స్కూటర్ ర్యాలీ సాయి యువత(స్త్రీలు) ఊరేగింపుగా న్యూ నల్లకుంట, అంబర్పేట పుర వీధుల్లో భజనలతో పజలను పులకింప జేశారు. హైదరాబాద్ జిల్లాలోని 16 సత్య సాయి సేవా సేవ సంస్థలు నారాయణ్ సేవలు నిర్వహించారు. సాయంత్రం కార్యక్రమంలో భాగంగా వేదం భజనలతో పాటు బాల వికాస్ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు . ముఖ్య అతిథిగా విశిష్ట సైంటిస్ట్ భారత్ ప్రభుత్వ సంస్థ న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ చైర్మన్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ కోమల్ కపూర్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించారు. అదేవిధంగా మహిళల ఒకేషనల్ ట్రైనింగ్లో లో తయారు చేసిన బ్యాగులు, పర్సులువంటి పలు వస్తువుల ప్రదర్శన శాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాలు జిల్లా ప్రెసిడెంట్ ఏ. మల్లేశ్వర రావు గారి అధ్వర్యంలో జరుగుతున్నాయి. శ్రీ సత్య సాయి ట్రస్ట్, తెలంగాణ సభ్యులు శేషసాయి, సత్యసాయి విద్యా విహార్ కన్వీనర్ గోపీకృష్ణ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి 99 వ జన్మదిన వేడుకలు ప్రారంభిస్తున్న ఎన్ఎఫ్‌సి చైర్మన్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ కోమల్ కపూర్


పోస్టర్ ఆవిష్కరించిన మాజీ ఎంపీలు ఆర్.క్రిష్ణయ్య, వి.హనుమంతరావు

### దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని

## 25న బిసిల సమర భేరి

హైదరాబాద్, నవంబర్ 17, ప్రభాతవార్త: 78 ఏళ్ల స్వాతంత్ర్య దేశంలో బీసీలకు రాజ్యాధికారంలో పూర్తి స్థాయి వాటా దక్కలేదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. ఇప్పటి వరకు 120 సార్లు రాజ్యాంగ సవరణలు జరిగాయని, కానీ బీసీల వాటా కోసం ఒక్కసారి కూడా రాజ్యాంగ సవరణ జరగలేదన్నారు. దేశ జనగణనలో కుల గణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 25న రవీంద్రభారతిలో బీసీల సమరభేరి నిర్వహిస్తున్నట్లు జాతీయ అధ్యక్షుడు మాజీ ఆర్. కృష్ణయ్య తెలిపారు. ఈ మేరకు ఆదివారం కాచిగూడలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీల సమరభేరి పోస్టర్ ను మాజీ ఎంపీ వి.హనుమంతరావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలు కనిపించని దోపిడీ,వివక్ష,అణిచివేతకు గురవుతున్నారన్నారు. బీసీల రాజ్యాధికారం కోసం శాంతియుత పోరాటాలకు బీసీలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఒక తరం పోరాడితే , భవిష్యత్తు తరాలు బాగుబడతాయన్నారు. రాజ్యాంగాన్ని సవరణ చేసి పార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టాలని , చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రవీంద్రభారతిలో జరిగే బీసీల సమరభేరి కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా బీసీలు పాల్గొనాలని ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీల వెంకటేష్ నందగోపాల్, సుధాకర్ ముదిరాజ్, వేముల రామకృష్ణ, అంజి, ర్యాగ రమేష్,ఉదయ్ నేత, జయంతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

### రోడ్డు ప్రమాదానికి గురైన

## యువకుడిని కాపాడిన బేగంపేట ఎసిపి

**బేగంపేట నవంబరు 17,ప్రభాతవార్త :** బేగంపేట నుంచి అల్వాల్ వైపు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న యువకుడు పిల్లర్ నెంబర్ 1290 వద్దకు చేరుకోగానే ఒక్క సారిగా ద్విచక్ర వాహనం పై నుంచి కిందపడి తలకు, ముఖానికి తీవ్రగాయాలై రక్త స్రావంతో రోడ్డుపై పడిపోయాడు.ఈ సమయంలో అటువైపు ప్రయాణిస్తున్న వాహనదారులు అతడిని పట్టించుకోకుండా వెళుతున్నారు. ఇదే సమయంలో బేగంపేట నుంచి పరేడ్ మైదానానికి తన వాహనంలో వెళుతున్న బేగంపేట ఏసీపీ గోపాల కృష్ణమూర్తి ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడు వాసం నితీష్ (24) తన వాహనంలో ఎక్కించుకుని తీసికెళ్లి సికింద్రాబాద్ యశోదా ఆస్పత్రిలోని అత్యవసర విభాగంలో చేర్చారు. వెంటనే ప్రమాదంలో నితీష్ గాయపడిన సమాచారాన్ని వాసం నితీష్ బావ రాజశేఖర్ కు తెలియజేసారు.దీంతో వారు ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు.వాసం నితీష్ ను పరిక్షించిన వైద్యులు గాయపడిన వ్యక్తిని సకాలంలో ఆస్పత్రికి చేర్చారని,కొద్దిగా ఆలస్యమైనా అతని పరిస్థితి ప్రమాదకరంగా మారేదని వారి కుటుంబ సభ్యులకు తెలియజేసారు.అయితే ప్రమాదంలో గాయపడిన నితీష్ తలలో కొంతమేర రక్తం గడ్డకట్టిందని, ముఖంపై గాయాలయ్యాయన్నారు. సకాలంలో స్పందించి గాయపడిన యువకుడిని తన వాహనంలో ఎక్కించుకుని నేరుగా ఆస్పత్రికి తరలించిన బేగంపేట ఏసీపీ గోపాలకృష్ణమూర్తిని యశోద వైద్యులు అభినందించగా,నితీష్ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు.108కోసం ఎదురుచూడకుండా తన వాహనంలో సకాలంలో ఆస్పత్రికి తీసుకు రావడంతోనే తన బావమరిది ప్రాణాలు దక్కాయని నితీష్ బావ రాజశేఖర్ ఏసీపీకి ధన్యవాదాలు తెలియజేసారు.ప్రభాతవార్తతో మాట్లాడిన రాజశేఖర్ బావమరిది వాసం నితీష్ ఆదివారం మధ్యాహ్నం అల్వాల్ లోని నివాసం నుంచి యాక్టివాపై బేగంపేట ప్రకాశం నగర్ కు వెళ్లాడని,తిరిగి వచ్చే క్రమంలో ప్రమాదానికి గురయ్యాడన్నారు.సకాలంలో ఏసీపీ గోపాలకృష్ణమూర్తి స్పందించడంవల్లే ప్రాణాలతో బయటపడ్డాడన్నారు.తామంతా ఏసీపీ గోపాల కృష్ణమూర్తి చేసిన సహాయానికి రుణపడి ఉంటామని ఆయన తెలియజేసారు.

## రోడ్లపై చెత్త డంపింగ్ చేస్తే మొబైల్ కెమెరాలతో పట్టివేత

### ఎల్‌బినగర్ జోనల్ కమిషన్ హేమంత్ కేశవ్ పాటిల్

**ఉప్పల్, నవంబరు 17 ప్రభాతవార్త :** రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ చెత్త వేసే వారిని పట్టుకునేందుకు జిహెచ్‌ఎంసి మొబైల్ కెమెరాలు ప్రవేశ పెట్టింది. ఇందు కోసం ప్రత్యేకంగా సిసి కెమెరాలతో ఒక కారు తయారు చేశారు. దీనిని ఎల్‌బినగర్ జోనల్ కమిషన్ హేమంత్ కేశవ్ పాటిల్, డిసి అంజనేయులు లాంచనంగా ప్రవేశపెట్టారు. ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో దీనిని వారు ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నగరంలో రోడ్లపై ఎక్కడ పడితే చెత్త వేసే వారిని గుర్తించే దుకు ప్రత్యేకంగా మోబైల్ కెమెరాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. చెత్త వేసిన వారిని గుర్తించి వారికి జరిమానా విధిస్తామని తెలిపారు. ఇప్పటికే పలు చోట్ల చెత్త డంపింగ్ చేసే ప్రాంతాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి మైక్ ద్వారా ప్రచారం చేస్తున్నామని, భారీగా జరిమానా వసూలు చేసినట్లు తెలిపారు. పారిశుధ్య నిర్వహణపై ప్రజలను మరింత చైతన్యవంతులను చేయాలనే ఉద్దేశ్యంతో దీనిని ప్రవేశపెట్టామని వారు తెలిపారు.



అభ్యర్థులకు అభినందనలు తెలియజేస్తున్న నార్త్‌జోన్ ట్రాఫిక్ ఎసిపి

### గ్రూప్ 3 ఎగ్జామ్ సెంటర్ల వద్ద

## ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు

### నార్త్‌జోన్ ట్రాఫిక్ ఎసిపి

**బేగంపేట, నవంబరు 17,ప్రభాతవార్త :** హైదరాబాద్‌లో ఆది, సోమ వారం జరుగుతున్న గ్రూప్ 3 పరిక్షల సందర్భంగా పరిక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు.హైదరాబాద్ నగర పోలీసు కమీషనర్ సీ.వీ.ఆనంద్,ట్రాఫిక్ అడిషినల్ కమీషనర్ పి.విశ్వప్రసాద్,ట్రాఫిక్ 1 డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీసు బి.కే.రాహుల్ హెగ్డే ల పర్యవేక్షణలో నార్త్‌జోన్ పరిధిలో నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ జి.శంకరరాజు నార్త్‌జోన్ పరిధిలోని పరిక్షా కేంద్రాల వద్ద తగిన ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు.విద్యార్థుల సౌకర్యం కోసం జంక్షన్ల వద్ద అవసరమైన ట్రాఫిక్ ఏర్పాట్లు చేయడంతో పాటు పరిక్షకు హాజరైన అభ్యర్థులను ఆయా సెంటర్ల వద్ద ట్రాఫిక్ ఏసీపీ శంకరరాజు వారికి శుభాకాంక్షలు తెలియజేసి వారిని ఉత్సాహపరిచారు.

## ఉచిత మధుమేహ వైద్య పరీక్షలు, రక్తపరీక్షల శిబిరం

**చిక్కడపల్లి, నవంబరు 17 ప్రభాతవార్త:** ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులో నైన్‌స్టార్ హెల్త్‌కేర్, జిజి చారిటీ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ వైద్య పరీక్షలు, రక్తపరీక్షల శిబిరం జరిగింది. పైడి రాకేష్‌రెడ్డి (పిఆర్ఆర్) ఫౌండేషన్ డైరెక్టర్ సుచరితరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో డాక్టర్ తిరుపతి, ల్యాబ్ టెక్నీషియన్‌లు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

### కార్పొరేటర్ పావనీవినయకుమార్

**చిక్కడపల్లి, నవంబరు 17 ప్రభాతవార్త :** గాంధీనగర్ డివిజన్‌లోని అశోక్‌నగర్, ఎస్‌బిఐ కాలనీలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీవినయకుమార్ అన్నారు. ఆదివారం అశోక్‌నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆఫ్ ఎస్‌బిహెచ్ కాలనీ సభ్యులు విశ్వనాథ్, విఠల్, రవీందర్, మనోహర్, వెంకటేశం తదితరులు కార్పొరేటర్‌ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. కాలనీలో నూతనంగా వీడీ సీసీ రోడ్డు నిర్మించాలని, వీధిలైట్ల వ్యవస్థను ఆధు నీకరించి నిరంతరాయంగా వెలిగేలాచూడాలని కోరారు. అదేవిధంగా జిహెచ్‌ఎంసి నిర్వహణలో ఉన్న పార్కు నిర్వహణ లోపం కారణంగా అసాం ఘిక కార్యకలాపాలకు నెలవుగా మారిందని, యువకులు, గుర్తుతెలియని వ్యక్తులు రాత్రి వేళల్లో మద్యం తాగి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వెం టనే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్పొరేటర్ మాట్లాడుతూ పార్కు వద్ద పోలీసు పెట్రోలింగ్ అను నిత్యం ఉండే విధంగా చూస్తానని, సమస్యల పరి ష్కారానికి ప్రాధాన్యత ఇస్తానన్నారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్, డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నాసాయిచంద్, బిజెపి నేతలు శ్రీకాంత్, ఎం. ఉమేశ్, ఆకుల సురేందర్, సాయికుమార్, రవియాదవ్, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

### కచ్చానాలా డిసిల్టింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి...

**చిక్కడపల్లి, నవంబరు 17 ప్రభాతవార్త :** గాంధీనగర్ డివిజన్ చిక్కడపల్లి స్ట్రీట్‌నెంబర్ 2 లో కచ్చానాలా డిసిల్టింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని కార్పొరేటర్ పావనీవినయకుమార్ అన్నారు. ఆదివారం డివిజన్‌లోని స్ట్రీట్ నెంబరు 2లో జరుగుతున్న పనులను అధికారులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. వర్షాకాలంలో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను డిసిల్టింగ్ చేయడంతో పాటు కచ్చానాలాలో పేర్కొనిపోయిన చెత్తాచెదా రాన్ని, మట్టిన తొలగించే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచించారు. గత వర్షాకాలంలో డిసి ల్టింగ్ పనులపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిం చడం మూలంగా పనులు నత్తనడక నడిచాయని, అలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ఎప్పటి కప్పుడు డిసిల్టింగ్ పనులు చేపట్టాలని సూచిం చారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్ల మెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్, నేతలు దామోదర్, జిహెచ్‌ఎంసి వర్క్‌ఇన్‌స్పెక్టర్ మహేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**చిక్కడపల్లి, నవంబరు 17 ప్రభాతవార్త:** సిఎంఆర్‌ఎఫ్ పథకం ఆరోగ్య సంజీవని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. ఆదివారం గాంధీనగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో రామ్‌నగర్, గాంధీనగర్ డివిజన్‌లకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్, రామ్‌నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రాకేశ్, శంకర్ మూదిరాజ్, బిఆర్ఎస్ ముషీరాబాద్ నియోజకవర్గం మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, నేతలు ముదిగొండ మురళీ, పున్న సత్యనారాయణ, ఎర్రం శ్రీనివాస్‌గుప్త పాల్గొన్నారు.

## ఉచిత వైద్య ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన

**చిక్కడపల్లి, నవంబరు 17 ప్రభాతవార్త:** వెరికోస్ వెయిన్స్‌ను నిర్లక్ష్యం చేయవద్దని ప్రముఖ వస్కులర్ సర్జన్, దయాబెటిక్ ఫుట్ స్పెషలిస్ట్ డాక్టర్ అజయ్ బి.మోసూర్ అన్నారు. ఆదివారం గాంధీనగర్ డివిజన్‌లోని జవహర్‌నగర్ ఎస్సార్టీ క్వార్టర్స్‌లోని కెఎం క్లినిక్‌లో ఉచిత వైద్యశిబిరం జరిగింది. వెరికోస్ వెయిన్స్ లేజర్ చికిత్స, అత్యాధునిక గ్లూ థెరఫీ అందుబాటులో ఉందని వివరించారు. శరీరంలో వివిధ భాగాల్లో మూసుకుపోయిన రక్తనాళాలను సరిచేసి తిరిగి రక్తప్రసరణ మెరుగు పరచడంతో పాటు సర్వైకల్ రిట్ సిండ్రోమ్‌కు ట్రీట్‌మెంట్ అందుబాటులో ఉందన్నారు. వందలాది మందికి పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ కెఎల్.జానకీ పాల్గొన్నారు.

## రూ.63 లక్షలతో సిసి రోడ్డు పనులు

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, నవంబరు 17 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్ ఈస్ట్ కల్యాణపురి, బీరప్పగడ్డలో రూ.63లక్షల వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ చిలుకానగర్ డివిజన్‌లో దశలవారిగా అభివృద్ధి పనులు చేస్తున్నామని, సిసి రోడ్డులతోపాటు, సివరేజీ పనులు చేపడుతున్నామని తెలిపారు. డివిజన్‌లోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. డివిజన్ అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. డివిజన్‌కు నిధులు కేటాయించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ కల్యాణపురి అధ్యక్షుడు సతీష్‌కుమార్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్‌ముదిరాజ్, సీనియర్ నాయకులు వి.బి.నరసింహ, కొక్కొండ జగన్, ఏదుల కొండల్‌రెడ్డి, ఈరెల్లి రవీందర్‌రెడ్డి, ముద్దం శ్రీనివాస్, గూడూరు రమేష్‌గౌడ్, మేడిపల్లి నవీన్‌చారి, బాలకృష్ణగౌడ్, బాలు, శ్యామ్, అశోక్‌చారి, గణేష్, నర్సింగ్‌రావు, ఇంద్రసేనారెడ్డి, మార్క శ్రీను, జంగయ్య, రాజు, ఎం.డి.షఫీ, గౌస్, కాలనీ నేతలు రత్నకుమార్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, సత్యనారాయణ, నెహ్రూ, మల్లేశం, రాజశేఖర్, చెన్నయ్య పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ మందిరంలో భవ్య అన్న కూట్ మహోత్సవం

**చార్మినార్, నవంబరు 17 ప్రభాతవార్త :** కార్తీక మాసం సందర్భంగా ఆదివారం చార్మినార్ సమీపంలోని శ్రీ బాలాజీ మందిరంలో భవ్య అన్న కూట్ మహోత్సవం జరిగింది.జంట నగరాలలోని పలు ప్రాంతాలకు చెందిన వే లాది మంది భక్తులు మందిరంలో శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు జరిపారు.అనంతరం మందిరంలో భవ్య అన్న కూట్ మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటి ప్రతినిధులు,పూజారి శృంగారం ఆత్రేయ చార్యులు,సంఘ సేవకులు పంకజ్ వర్మతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఉప్పల్ సర్కిల్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**ఉప్పల్, నవంబరు 17 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలు తొలగిస్తున్న కారణంగా విద్యుత్ సరఫరా నిలిపి వేస్తు న్నామని ఉప్పల్ ఎఇ ఎం.నిఖిల్ తెలిపారు. ఉప్పల్ 11 కెవి ఘట్‌కేసర్ పీడర్ పరిధిలోని అన్నపూర్ణకాలనీ, బీరప్పగడ్డ, పాత భరత్‌నగర్, న్యూ భరత్‌నగర్, శ్రీనగర్ కాలనీ, కావేరినగర్, ధర్మపురికాలనీ ప్రాంతాల్లో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఎఇ తెలిపారు.

### రామంతాపూర్‌లో...

రామంతాపూర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఎఇ కె.లావణ్య తెలిపారు. ఉప్పల్ 11 కెవి రాఘవేంద్ర స్వామి దేవాలయం పీడర్ పరిధిలోని గణేష్‌నగర్, గోఖలేనగర్, ప్రధాన రహదారి, గణేష్‌నగర్, పాశం సత్తయ్యకాలనీ, రామంతాపూర్, పాత రామంతాపూర్‌లలో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఆమె తెలిపారు.

### హబ్సిగూడలో...

హబ్సిగూడ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఎఇ వి.గణేష్ తెలిపారు. హబ్సిగూడ సిసిఎంబి పీడర్ పరిధిలోని స్ట్రీట్‌నెం.1 నుంచి 3, భవానీనగర్, విఎస్‌టి కాలనీ, శ్రీనగర్ కాలనీ, స్ట్రీట్‌నెం.1, హెచ్‌ఎంటికాలనీ, రాజీవ్‌నగర్, నాచారం ప్రధాన రహదారి, పోచమ్మ దేవాలయం తదితర ప్రాంతాల్లో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించాలని కోరారు.



మండల జర్నలిస్టులను సన్మానించిన సదర్ ఉత్సవ కమిటీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్

## సదర్ సందడి సక్సెస్...!

### సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**నందిగామ నవంబర్ 17 ప్రభాతవార్త** యాదవుల సంస్కృతి సంప్రదాయానికి అద్దం పట్టే సదర్ ప్రదర్శనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి సదర్ మహాసభ మండల అధ్యక్షులు కేశమోని శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సదర్ సందడి వేడుకలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు, ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి, పలువురు రాజకీయ ప్రముఖులకు, గ్రామస్తులకు,భారీ సంఖ్యలో పాల్గొని ఐక్యతను చాటిన యాదవ సోదరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ జర్నలిస్టుల దినోత్సవం పురస్కరించుకొని మండల జర్నలిస్టులను సన్మానించి సత్కరించారు.

## మోత్కుపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం



మోత్కుపల్లి గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

**కోట్‌పల్లి,నవంబరు 17,ప్రభాతవార్త:** కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో ఆదివారంనాడు హైదరాబాద్ మదీనగూడకు చెందిన అమెరికాన్ లేజర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచితంగా కంటివైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ ఓబులేసు మాట్లాడుతూ.కంటి వైద్యంకు సంబంధించి ఆపరేషన్‌కు రూ.45 వేల రూపాయాలు ఖర్చు అవుతుందని కానీ మా ఆసుపత్రిలో రూ.15 వేలకే కంటి పరీక్ష నిర్వహించి ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు.గ్రామంలో దాదాపు 150,మంది పైగా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని కోంతమందికి కంటిలో ఐడ్రాప్స్ ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో అమెరికాన్ ఆసుపత్రి మేనేజర్ వెంకట్, బిజినెస్ డెవలపర్ సందిప్‌కుమార్, నవీన్‌కుమార్, మోత్కుపల్లి మాజీ ఉప సర్పంచు సురేష్, కారోబార్ అశోక్, తదితరులు పాల్గోన్నారు,

## పొలాల్లోనే ప్రాణాలిస్తాం కానీ మా భూములివ్వం

**దుద్యాల్,నవంబర్ 16, ప్రభాతవార్త:** దుద్యాల మండలంలోని రోటిబండ, పులిచెర్ల కుంట తండాల్లోని మహిళ రైతులు మాట్లాడుతూ, ప్రభుత్వం ఎంత భయాందోళనలకు గురిచేసిన, ఎన్ని కేసులు పెట్టినా ఫార్మా కంపెనీకి ఎట్టి పరిస్థితుల్లో తమ భూములు ఇచ్చే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి పేద గిరిజన రైతుల గురించి సానుకూల దృక్పథంతో ఆలోచించాలని పలువురు రైతులు వేడుకుంటున్నారు.

## ఘనంగా ప్రారంభమైన శివాలయ ఉత్సవాలు

**పూడూరు, నవంబర్ 17, ప్రభాతవార్త ;** పూడూరు మండలం పరిధిలోని కడ్మూరు గ్రామంలో ఆదివారం శ్రీ శివాలయ వార్షికోత్సవ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరిగే కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు శివానందం,రాజుశర్మల అద్వర్యంలో రుద్రాభిషేకం జరిగింది.ఈ సందర్భంగా శివాలయంనుండి భక్తులు శివనామ స్మరణతో ఊరేగింపుగా హనుమాన్ మందిరానికి వెళ్లి విగ్రహానికి చందనంపూసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ దేవతలకు దూప,దీప నైవేద్యం సమర్పించారు.అనంతరం నవగ్రహ పూ జలు, సాయంత్రం శివాలయంలో కుంకుమార్చన,తదితర కార్యక్రమాలు జరిగాయి.కడ్మూరు,మిట్టకంకల్ భజన మండలీల అద్వర్యంలో శ్రీ రాకంచెర్ల వెంకట దాసులవారి సంకీర్తనలు ఆలాపించారు.దీంతో గ్రామంఅంతా శివనామ స్మరణతో మార్మోగింది.సునంద సత్యనారాయణగౌడ్ దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన పిసిసి ప్రధాన కార్యదర్శి



సీసీ రోడ్డు ప ఎలను ప్రారంభిస్తున్న పిసిసి ప్రధాన కార్యదర్శి రఘువీరారెడ్డి

**ధారూర్,నవంబర్ 17,ప్రభాత వార్త:** మండల పరిధిలోని ఏబ్బనూరు గ్రామంలో 20 లక్షల ఎంపీ నిధుల వ్యయంతో సీసీ రోడ్డు పనులను పిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఆదివారం ప్రారంభించారు. గ్రామాలలో మౌలిక వసతుల కల్పన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందన్నారు. మండలనికి వచ్చే నాలుగేళ్లలో అభివృద్ధి పథంలో నడిపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాన్సి ంగ్, ఏఎంసీ చైర్మన్ విజయ్ భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ అశోక్, గ్రామ మాజీ సర్పంచ్ రాజేందర్‌రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూపాల్, బ్యాగారి భూపాల్, ఆనంద్ కుమార్, రామచంద్రయ్య ,నర్సి ంలు, శామయ్య, గ్రామ సీనియర్ నాయకులు, తదితరు పాల్గొన్నారు.

## కుల గణనతో అందరికీ సమన్యాయం

### కేశంపేట తాజా మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

**కేశంపేట నవంబర్ 17 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కులాల సర్వేను ప్రతిష్టాత్మకంగా పకడ్బందీగా తప్పు లు దొరలకుండా తీసుకోవాలని కేశంపేట మాజీ జడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు. అదివారం పాపిరెడ్డిగూడ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వేలో భాగంగా విశాల శ్రవణ్ రెడ్డి స్వగృహంలో కులగనన సర్వే జరిగింది. ఈ సందర్భంగా విశాల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సర్వేలో తెలంగాణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్రలోనే కులగణనపై సృష్టమైన ప్రకటన చేశారన్నారు. సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**తలకొండపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన డి సుధీర్ రెడ్డి గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 75,000 రూపాయల చెక్కు ను అందజేసిన గౌరవ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి గారు వారితోపాటు జగన్ రెడ్డి ,అచ్చిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం

### పాఠశాలలో రన్ ఫర్ ద సన్ కార్యక్రమం

**మేడ్చల్, నవంబర్ 17. ప్రభాతవార్త :** ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి పాఠశాలలో శారీరక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టినప్పుడే విద్యార్థులు చదువులో కూడ చురుకుగా ఉంటారని ప్రముఖ సైక్లిస్ట్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని కండ్లకోయ గ్రామ శివారులో గల సన్ ఫ్లవర్ వేధిక్ పాఠశాలలో రన్ ఫర ద సన్ సీజన్ 2 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి శారీరక ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని, శారీరక ఆరోగ్యం కోసం శ్రమ పడాలని తెలిపారు. నిత్యం వాకింగ్, రన్నింగ్, సైక్లింగ్, స్విమ్మింగ్ లేదా యోగ తదితర వాటిలో ఏ ఒకటి చేయాలని అన్నారు. శారీరక శ్రమతోనె మనసుకు ఉల్లాసం ఏర్పడే చేసే పని మీద ద్యాస కలుగుతుందని, విద్యార్థులు చదువులో రాణించడానికి కూడ శారీరక ఆరోగ్యం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వాక్‌థాన్ 5కే. సైక్లాథాన్ 10కే, శారీథాన్ 5కే, రన్ 5కేలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొనగా, ప్రతి కనబర్చి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ సరిత కుమార్, ప్రిన్సిపల్ కల్పన, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



రన్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు



చీర్యాల లక్ష్మీనృసింహ్మాస్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు చేస్తున్న భక్తులు

## ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు

**కీసర,నవంబరు17,ప్రభాతవార్త:** భక్తుల కొంగు బంగారంగా భావించే చీర్యాల లక్ష్మీనృసింహ్మా స్వామి ఆలయంలో కార్తీక మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో వచ్చి సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు.నగరంలోని వివిద ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో కుటుంబ సభ్యులతో వచ్చి సామూహిక అభిషేకాలు నిర్వహించారు. కుషాయిగూడ డిపో నుండి కార్తీక మాసోత్సవాల్లో చీర్యాల లక్ష్మీనృసింహ్మా ఆలయానికి వేసిన ప్రత్యేక బస్సులను భక్తులు సద్వినియోగం చేసుకున్నారు.ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ,ధర్మకర్త శ్రీ హరిగౌడ్‌లు భక్తులకు ఎలాంటి ఇబ్బందుతు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

## నాగారం మున్సిపల్ నిధులతో అభివృద్ధి పనులు



అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర,నవంబరు17,ప్రభాతవార్త:** నాగారంలో మున్సిపల్ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఆదివారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి శంకుస్థాపనలు చేశారు.మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో రూపాయలు 18 లక్షలతో ప్రభాకర్ ఎన్‌క్లేవ్‌లో 12 లక్షలతో సీసీ రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,శ్రీనివాసనగర్ కాలనీలో 6 లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గడిచిన నాలుగున్నరేళ్లలో నాగారం మున్సిపాలిటీని ఆదర్శంగా నిలిపేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని చెప్పారు.పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ అన్నంరాజు లావణ్య శ్రీనివాస నగర్ కాలనీ అధ్యక్షులు సదాల అశోక్,ప్రభాకర్ ఎన్‌క్లేవ్ అధ్యక్షులు ప్రసాద్,కమిటీ సభ్యులు రంగారావు,బిక్షపతి, క్రిష్ణ,విజయ్‌కుమార్,నవీన్,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ స్ఫూర్తి అవార్డు గ్రహీత రాములు

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 17,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని రావిర్యాల గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయుడు రాములు టీచర్ స్ఫూర్తి ఆవార్డు పొందారు. గత 20 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉండి చేసిన సేవలను గుర్తించి శారద ఎడ్యుకేషన్ సొసైటి హైదరాబాద్ వారు ఈ ఆవార్డు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ అవార్డును సాతావాహన యూనివర్సిటి ఛాన్సెలర్ ఉమేష్‌కుమార్, కమలమనోహార్‌ల చేతుల మీదుగా అందుకున్నారు. ఆవార్డు రావడంతో మరింత భాద్యత పెరిగిందని ఆయన పెర్కోన్నారు.

## కుల గణనను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

### - షాద్‌నగర్ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ ఇబ్రహీం

**షాద్‌నగర్‌రూరల్, నవంబర్ 17, (ప్రభాతవార్త) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కులాల సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని షాద్‌నగర్ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ ఇబ్రహీం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వేలో భాగంగా ఆదివారం ఫరూఖ్‌నగర్‌లో స్థానిక కాంగ్రెస్ నేత మహమ్మద్ ఇబ్రహీం గృహంలో కులగణన సర్వేకు వచ్చిన అధికారులకు సహకరించి కుటుంబ వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సర్వేలో కాంగ్రెస్ పార్టీశ్రేణులు భాగస్వాములు కావాలన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్రలోనే కులగణనపై స్పష్టమైన ప్రకటన చేశారన్నారు. సామాజిక న్యాయం కోసం రాహుల్‌గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఆయన పెర్కొన్నారు. కులగణన కార్యక్రమంలో భాగంగా తమ ఇంటికి వచ్చిన అధికారులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సాంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక సదర్ ఉత్సవం

**కొడంగల్,నవంబర్ 17ప్రభాతవార్త** తెలంగాణా సాంస్కృతీ సంప్రదాయాలకు అద్దంపట్టే సదర వేడుకను ఘనంగా నిర్వహించారు.కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం సదర్ ఉత స్వ కమిటీ అధ్యక్షులు బత్తుల నర్సి ంహయాదవ్,డాక్టర్ రవీంద్రయాదవ్ అద్వర్యంలో సదర్ వేడుకలు అంబరాన్నంటాయి.దున్నపోతులను అందంగా అలంకరించి వాటితో విన్యాసాలు చేయించడం చూపరులను ఆకట్టుకున్నాయి.శ్రీగాడిబాయి శివాలయం నుంచి వినాయక్ చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగిన ర్యాలీలో యావవ కుల పెద్దలు,చిన్నారులు తీన్మార్ నృత్యాలు చేస్తూ వేడుకలను నిర్వహించడంతో కొడంగల్ ప్రధాన కూడలిలో పండుగ వాతావరణం నెలకొంది. పార్టీలకు అతీతంగా సదర్ వేడులకు నేతలు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ యాదవులు ఘనంగా నిర్వహించే సదర్ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి సదర్ సమ్మేళనాన్ని రాష్ట్ర పండుగ హోదా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమన్నారు.దీపావళి పండుగ అనంతరం సదర్ ఉత్సవాన్ని గతంలో హైద్రాబాద్‌లో జరుపుకునే వారని,నేడు గ్రామాల్లో జరుపుకుంటున్నారని తెలిపారు.యాదవుల ఐక్యమత్యాన్ని చాటి చెప్పే విధంగా పండుగలను జరుపుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో కురుమ,యాదవ సంఘం సభ్యులు మణిగిరి రమేష్,గొటికె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేత

**కేశంపేట నవంబర్ 17 ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని కోనాయపల్లి లచ్చ నాయక్ తండాలో దాచ్చ నాయక్ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. గ్రామా నికి చెందిన కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కేశంపేట తాజా మాజీ జెడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి 5000 వేల రూపాయలను అంత్యక్రియల నిమిత్తం మృతుడి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేశారు. తమకు ఆర్థిక సహాయంగా 5000 రూపాయలను అందించేందుకు కృషిచేసిన కాంగ్రెస్ నాయకులకు, ఆపదలో ఉన్న వారికి అండగా ఉండి ఆదుకున్నందుకు జడ్పిసి విశాల శ్రవణ్ రెడ్డికి మృతుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ర్యాగాసురేష్, జంగయ్య గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



దేవాలయం నిర్మాణానికి చెక్కును అందజేస్తున్న గోపాల్

## ఆలయాభివృద్ధికి తనవంతు కృషి చేస్తా

**షాబాద్, నవంబర్ 17, ప్రభాతవార్త :** ఆలయాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని దోనూర్ గోపాల్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సాయిరెడ్డిగూడ మల్లికార్జునస్వామి ఆలయ నిర్మాణానికి ఆయన తనవంతుగా రూ.31లక్షల చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ....ఆలయం అందరి సహకారంతోనే అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికచింతన అలవర్చుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు అనంత్‌రెడ్డి, లక్ష్మయ్య, శేఖర్‌రెడ్డి, బోకుల లింగం, దోనూరు విఠలయ్య, దోనూర్ శంకరయ్య, వెంకట్‌రెడ్డి, సాయిరెడ్డి, ముత్యాలరెడ్డి, హన్మంత్,కరుణాకర్, ఆశోక్, గోపాల్‌రెడ్డి, మల్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, యాదయ్య, వేమారెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## కన్నుల పండువగా మల్లన్న స్వామి కళ్యాణం, బోనాలు వేడుకలు



బోనాలతో మహిళలు

**షాబాద్, నవంబర్ 17, ప్రభాతవార్త :** షాబాద్ మండలం హైతాబాద్ గ్రామంలో ఆదివారం మల్లన్న బోనాలు, కళ్యాణం కన్నులపండువగా జరిగింది.మల్లన్న స్వామి దీవెనలు ఉండాలన్నారు. దేవాలయం విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. పోతురాజుల విన్యాసాలు, డప్పువాయిద్యాలతో మల్లన్న స్వామి బోనాలు, కళ్యాణం నిర్వహించారు. ఈకార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సూద యాదయ్య, ఆంజనేయులు, చెర్ల, నర్సి ంలు, కుమార్, కొండల్, రాజుగౌడ్, మాజీ సర్పంచ్ శేఖర్, నాయకులు సతీష్, శంకర్, శివ, శేఖర్, అనిల్ తదితరులు ఉన్నారు.

## విద్యుత్‌షాక్‌తో ఆవు మృతి



విద్యుత్‌షాక్‌కు గురైన ఆవు

**షాబాద్, నవంబర్ 17, ప్రభాతవార్త :** విద్యుత్ షాక్‌తో ఆవు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని బోడంపహాడ్‌లలో చోటుచేసుకుంది. బాధితురాలు కారు సువర్ణ తెలిపిన వివరాలు మేరకు.... గ్రామ సమీపంలో ఆవును మేపుతుండగా ట్రాన్స్‌ఫార్మర్ ఆర్త్ వైర్ తగలడంతో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. ఆవు విలువ సుమారు రూ.60వేల వరకు ఉంటుందన్నారు.తనకకు జవనాధారమని, ప్రతిరోజు ఆవును మేపుతూ పాలను అమ్మి జీవనం సాగిస్తానని, ప్రభుత్వం స్పందించి తనకు ఆర్థిక సహాయం చేయాలని కారు సువర్ణ కోరారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత

**కొడంగల్,నవంబర్ 17ప్రభాతవార్త** కొడంగల్ మున్సిపల్ పరిధిలోని బాలాజీనగర్‌లోని తలారి బుగ్గమ్మ,ఇంద్రానగర్‌కు చెందిన కుమ్మరి కిష్టయ్య అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు.విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మేన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి వీరి పార్థివ దేహాలకు పూలమాలలు వేసిని వాళుర్పించారు.నిరుపేద కుటుంబం కావడంతో తలారీ బుగ్గమ్మ కుటుంబ సభ్యులకు అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహయం అందజేశారు.మున్సిపల్ చైర్మేన్ వెంట తలారీ శేఖర్,మోహన్,అర్గె ఓప్రకాష్, విజయ్‌కుమార్ తదితరులున్నారు.

## చెరువులోపడి వ్యక్తి మృతి

**బొంరాస్‌పేట్,నవంబర్17,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండలం కొత్తూర్ గ్రామానికి చెందిన మంగళి నర్సిములు వయస్సు(28)గల వ్యక్తి చెరువులోపడి మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది.ఎస్ఐ అబ్దుల్ రాహుఫ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కోత్తూర్ గ్రామానికి చెందిన మంగళి నర్సిములు అనే వ్యక్తి కుల వృత్తి నిమిత్తం హైదరాబాద్‌కు వలస వెళ్ళి అక్కడ త్రాగుడుకు అలవాటుపడి అక్కడ రూమ్‌కిరాయి(అద్దె)ని చెల్లించకపోవడంతో అక్కడి నుండి భార్య రజిత తల్లిదండ్రుల ఇంటికి కోస్గి తీసుకువెళ్ళిందన్నారు.అక్కడి నుండి గత 15రోజుల క్రితం నర్సిములు తన సొంతగ్రామం కోత్తూర్‌కు వెళ్ళివస్తాను అని భార్యతో చెప్పివెళ్ళడం జరిగిందన్నారు.శనివారం సాయంత్రం 4గంటల సమయంలో కోత్తూర్ గ్రామస్తులు చెరువులలో మృతదేహంను చూసి పోలీస్‌లకు సమాచారం ఇవ్వడం జరిగిందని సంఘటన స్థలంకు చెరుకొని మృతదేహంను కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించడం జరిగిందని తన భర్త మృతిపై భార్య రజిత ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని విచారణ చేయడం జరుగుతుందని ఎస్ఐ అబ్దుల్ రాహుఫ్ తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగ సాధించిన శ్రీతకు సన్మానం

**తలకొండపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త** మండలంలోని దేవుని పడకల్ గ్రామానికి చెందిన దాస చంద్రకళ మురారి కూతురు చిన్నప్పటినుండి చదువులో కష్టపడి చదివేదని, తాను అనుకున్న లక్ష్యం వైపు చేరుకోవడానికి పేదరికం అడ్డొచ్చిన తన పట్టుదలను పెట్టుబడిగా పెట్టి ప్రభుత్వ ఉద్యోగం సాధించిందని ఇంటర్నేషనల్ ఉమెన్ రైట్స్ రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ గుజ్జర్ రాఘవేందర్, జిల్లా పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు ఏర్వ సత్యనారాయణలు అన్నారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నేతలు పలువురు మాట్లాడుతూ చంద్రక ళకు గత పది సంవత్సరాల క్రితం వివాహం జరిగి ఒక పాప కూడా ఉంది. కుటుంబ భారం మోస్తూ కూడా తాను చిన్నప్పటినుండి ఏదో ఒక ఉద్యోగం సాధించి తన కాళ్లపై తాను నిలబడాలి అనే సంకల్పంతో ముందుకెళ్ళింది.



పోచారం మున్సిపల్ చౌదరిగూడలో శానిటేషన్ పనులను పర్యవేక్షిస్తున్న చైర్మన్ కొండల్‌రెడ్డి

## శానిటేషన్ పనులు పర్యవేక్షించిన చైర్మన్

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 17, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని చౌదరిగూడలోని పలు కాలనీల్లో శానిటేషన్ పనులను ఆదివారం చైర్మన్ బి.కొండల్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. మున్సిపల్ పరిధిలోని డాక్టర్స్ కాలనీ, వెంకటేశ్వర నగర్, విజయసాయి నగర్ కాలనీ, ఎంఎల్ఆర్ కాలనీల్లో మున్సిపల్ సిబ్బంది శానిటేషన్ పనులు చేపట్టగా చైర్మన్ దగ్గరుండి పర్యవేక్షించారు. డోజర్, జేసీబీ సహాయంతో మున్సిపల్ సిబ్బంది పిచ్చి మొక్కలు చెత్తచెదారాన్ని తొలగించారు. స్థానికంగా ఉంటున్న కాలనీవాసుల సమస్యలను చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. చెత్తను తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి చెత్తబండిలోనే వేయాలని కాలనీవాసులను చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు నాయకులు ఎ. బాల్‌రెడ్డి, ఏన్విరాల్‌మెంటల్ ఇంజినీర్ సాయి తేజ,కాలనీవాసులు శ్రీనివాస్, రవీందర్, పవన్ రెడ్డి, రామచందర్, అశోక్, రవి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మైసిగండి మైసమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**కడ్తాల్, నవంబర్ 17, ప్రభాతవార్త:** భక్తుల కొంగు బంగారంగా ప్రసిద్ధి గాంచిన మైసిగండి మైసమ్మ తల్లి బ్రహ్మోత్స వాలు అంగరంగా వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రతి ఏటా కార్తీక మాసంలో 6 రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా 3వ రోజు ఆదివారం అమ్మవారిని ఉదయం సుప్రభాత సేవలతో మేల్కొల్పి ఆలయ అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారికి రాత్రికి రథోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని కొబ్బరి, మామిడాకులు, వివిధ రకాల పూలు, విద్యుద్దీపాలతో శోభయమానంగా అమ్మవారిని అలకరించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి చల్లంగా చూడు తల్లి అంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకుంటు న్నారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ శిరోలి వంతు నాయక్, ఈఓ స్నేహలత, ట్రస్ట్ సభ్యులు రామావత్ భాస్కర్, అరుణ్, ఆలయ ఉప అర్చకులు మాధారం యాదగిరి, ఆలయ సిబ్బంది చంద్రయ్య, రాములు, కృష్ణ, శ్రీనివాస్, సంతోష్ కుమార్,భక్తులుపాల్గొన్నారు.

## ఢిల్లీకి చేరుకున్న లగచర్ల ఫార్మా బాధిత కుటుంబ సభ్యులు

**బొంరాస్‌పేట్,నవంబర్ 17,ప్రభాతవార్త :** దుద్యాల మండలం లగచర్ల ఫార్మ బాధితులు అధికారం ఢిల్లీ కి చేరుకున్నారు.సోమవారం జాతీయ ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్,జాతీయ మానవహక్కుల కమిషన్ ు కలిసి రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ లపై పిర్యాదు చేయ ున్న కుటుంబ సభ్యులు.బాధిత కుటుంబ సభ్యులకు అండగా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు లగచర్ల గిరిజన కుటుంబ సభ్యులతో కలిసి ఢిల్లీకి చేరుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చాందు పాషా, కోట్ల మహిపాల్, నెహ్రు నాయక్, నరసిమ నాయక్, పార్మా బాధితుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షులుగా రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మురళికృష్ణమూర్తి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 17, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధనోపాద్యాయుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ నూతన కార్యవర్గంను సభ్యులు (జిహెచ్ఎంలు) ఎన్నుకున్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా (తెలంగాణ రాష్ట్ర ప్రధానోపాధ్యాయుల సంఘం) శాఖ అధ్యక్షులుగా ఎన్.రాంరెడ్డి (జడ్‌పిహెచ్ఎస్-బౌరంపేట్), జిల్లా ప్రధాన కార్యదర్శిగా టి.మురళికృష్ణమూర్తి(జడ్‌పిహెచ్ఎస్-కౌకూరు), కోశాధికారిగ భాగ్యమణి (జడ్‌పిహెచ్ఎస్-కొల్తూర్)లు ఎన్నికయ్యారు. రాష్ట్ర కౌన్సిలర్లుగా వేణు (జడ్‌పిహెచ్ఎస్-శామీర్‌పేట),ఎంవివి రామకృష్ణ(లపల్లి)లు ఎన్నుకోబడినట్లు తెలిపారు. ఈ సందర్భంగ జరిగిన సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి ఆర్.రాజగంగారెడ్డి, కోశాధికారి తుకారామ్‌లు పాల్గొన్నారు. ఈ జిల్లా కమిటీ 2024-2026కు సంబంధించి జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారిగా సత్యం, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కృష్ణ ప్రధాన కార్యదర్శి గిరిధర్,కోశాధికారి చంద్రమోహన్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.




## ఘట్‌కేసర్‌లో ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్షలు ప్రారంభం

**ఘట్‌కేసర్, నవంబర్ 17, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో ఆదివారం టిజిపీఎస్‌సీ గ్రూప్-3 పరీక్షా ప్రశాంతంగా ప్రారంభం అయ్యింది. ఘట్‌కేసర్ మండలంలో 14 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా 9,291 మంది అభ్యర్థులు పరీక్ష రాయడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. ఘట్ కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పది పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా 6,411 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 56 శాతం మంది హాజరు అయ్యారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్-1 జనరల్‌స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ పరీక్ష నిర్వహించగా మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పేపర్-2 హిస్టరీ, పాలిటీ, సోసైటీ పరీక్ష జరిపారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేసి బందోబస్తు మధ్య పరీక్ష సజావుగా నిర్వహించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని మేఘ, అంకుశాపూర్‌లోని ఏస్ఈ కళాశాలలలోని పరీక్షా కేంద్రాలను మల్కాజ్‌గిరి ఇంచార్జ్ డీసీపీ అరవింద్, ఏసీపీ చక్రపాణిలు సందర్శించి బందోబస్తును పర్యవేక్షించారు. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పి.పరశురాం ఆధ్వర్యంలో ఆయా సెక్టార్ల పరిధిలోని ఎస్ఐలు శేఖర్, ప్రభాకర్‌రెడ్డి, శ్రీకాంత్, నర్సి ంహ్మాలు బందోబస్తు ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్-3 ఎకానమీ అండ్ డవలప్‌మెంట్ పరీక్ష జరుగనుంది. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్ సంస్కృతి కళాశాల కేంద్రంలో 54 శాతం అభ్యర్థులు హజరుకాగా విజ్ఞాన్ మహిళా కళాశాలలో 57 శాతం, అవుషాపూర్ విబిఐటీలో 55 శాతం, ఆరోరా కళాశాలలో 58 శాతం, అంకుశాపూర్ ఏసీఈలో 55 శాతం, ఎదులాబాద్‌లోని మేఘ కళాశాలలో 55



మాట్లాడుతున్న జయపాల్‌సింగ్ నయాల్

## డిసెంబరు 15న '5కె రన్ ఫర్ గోమాత'

**సైఫాబాద్, నవంబరు 17 ప్రభాతవార్త:** గోమాతకు జాతీయ తల్లి హోదా కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ డిసెంబరు 15వ తేదీ ఉదయం 6 గంటలకు నెక్లెస్ రోడ్‌లో '5కె రన్ ఫర్ గోమాత' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని శ్రీదక్షిణేశ్వర్ కేదార్‌నాథ్ టెంపుల్ ట్రస్ట్ తెలిపింది. ఈ మేరకు ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్వదళ గో రక్షణ మండలి జాతీయ అధ్యక్షుడు జయపాల్‌సింగ్ నయాల్, ప్రతినిధులు ఎన్.కె.చతుర్వేది, వీరారెడ్డి, బల్బీర్ ప్రసాద్, బల్బీర్‌సింగ్ రావత్ తదితరులు మాట్లాడుతూ ఈ రన్‌లో 2 వేల మంది గో భక్తులు పాల్గొంటారని, ఇందులో ఐఎఎస్, ఐపిఎస్, ఐటి నిపుణులు, క్రీడాకారులు, సెలబ్రిటీస్, విద్యార్థులు, యువతీయువకులు, మహిళలు పాల్గొంటారని చెప్పారు. గో సంరక్షణ కోసం 1966 నుంచి దేశ వ్యాప్తంగా ఆనేక ఉద్యమాలు కానసాగాయని, ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని, గోమాతకు జాతీయ తల్లి హోదా కల్పించాలని 29 రాష్ట్రాలలో, కేంద్రపాలిత ప్రాంతాలలో ఆనేక మంది మహానుభావులు ఉద్యమిస్తున్నారని వారు వివరించారు. గో సంరక్షణ వల్ల సమాజం, సంస్కృతికి బలం చేకూరడమే కాకుండా పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని చెప్పారు. రసాయనిక ఎరువుల వల్ల కలుషితమైన భూమి పునరుత్పత్తి అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రన్‌లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రతినిధులు పుష్ప, రమ, దీపా, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 30న మాల మహానాడు రాష్ట్ర స్థాయి సదస్సు

**సైఫాబాద్, నవంబరు 17 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ, క్రిమిలేయర్‌కు వ్యతిరేకంగా ఈనెల 30వ తేదీన బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మాల మహానాడు తెలంగాణ రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నామని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు ప్రొఫెసర్ వి.ఎల్.రాజు తెలిపారు. రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ, క్రిమిలేయర్ అమలు కోసం ఇప్పటికే రిటైర్డ్ హైకోర్టు జడ్జిని నియమించి ప్రక్రియను వేగవంతం చేసిందని ఆరోపించారు. ఆదివారం నాడిక్కడ మాల మహానాడు జాతీయ కార్యాలయంలో ఈ సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. వర్గీకరణ, క్రిమలేయర్‌కు సంబంధించిన విషయాలపై మాల, మాల ఉప కులాలకు చెందిన మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు ప్రధాన కారణం మాల, మాల ఉపకులాలేనని అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వం వెన్నుపోటు పొడిచి ద్రోహం చేసిందని, మాల జాతికి అన్యాయం చేసిన మాల ప్రజా ప్రతినిధులు రేవంత్‌రెడ్డికి పాలేర్లుగా ఉండటం సిగ్గుచేటని, తక్షణమే పదవులకు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు జె.ఎన్.రావు, జాతీయ ఉపాధ్యక్షుడు జోన్నలగడ్డ భాస్కర్‌రావు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్, ఆర్‌పిఐ అధ్యక్షుడు ఎస్.అశోక్ ప్రసంగిస్తారని ఆయన చెప్పారు.

## నడక ప్రాధాన్యత తెలియజేస్తూ 4కె రన్



4కే రన్‌లో పాల్గొన్న నిర్వాహకులు

**ఎల్.బి.నగర్, నవంబరు 17 ప్రభాతవార్త:** ఆర్యవైశ్య సంఘం వాసవి కాలనీ వారి ఆధ్వర్యంలో నడక ప్రాధాన్యతను తెలియజేస్తూ ఆరోగ్యాన్ని పెంపొందించుకునే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఆర్యవైశ్య సంఘం వాసవి కాలనీలో 4కే రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది మహిళలు, పురుషులు, యువకులు పాల్గొనే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కే పురం డివిజన్ కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి, ప్రెసిడెంట్ గౌరిశెట్టి అరుణ్ కుమార్, సెక్రటరీ తమ్మన శ్రీధర్, ట్రెజరర్ వి. వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ చైర్మన్ తమ్మన లక్ష్మీ సుజాత, ఒరుగంటి లక్ష్మీ, పూసర్ల లక్ష్మీ, శ్రీకాంత్, శివకుమార్, దాచేపల్లి శ్రీనివాస్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేకు అందరూ సహకరించాలి: మేయర్ దుర్గ


కమిషనర్‌కు కుటుంబ వివరాలు అందజేస్తున్న మేయర్ దుర్గదీప్‌లాల్

**సరూర్‌నగర్, నవంబరు 17 ప్రభాతవార్త:** సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ కోరారు. కార్పొరేషన్‌లో మేయర్ సొంత డివిజన్ 15 లోని కాలనీల్లో ఆదివారం కమిషనర్ జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో అధికారులు, ఎన్యూమరేటర్లు ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా నివాసం ఉంటున్న మేయర్ నివాసానికి వచ్చిన అధికారులు వివరాలు సేకరించారు. ఈ మేరకు మేయర్ దుర్గ, ఆమె భర్త దీప్‌లాల్ చౌహాన్‌లు వారికి పూర్తిగా సహకరించి సమగ్ర కుటుంబ సర్వే, కుల గణనకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు విధి నిర్వహణలో ఉన్న అధికారులకు, సిబ్బందికి ప్రజలు బాధ్యతగా సహకరించాలని ఆమె కోరారు. సర్వే బృందంలో కమీషనర్‌తో పాటు డిఇఇ వెంకన్న, సూపర్‌వైజర్ బద్ధం సురేందర్‌రెడ్డి, రీసోర్స్ పర్సన్ పి.సుగుణ, పలువురు ఎన్యూమరేటర్లు ఉన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..

**నిజాంపేట్, నవంబర్ 17, ప్రభాతవార్త :** 11కేవీ మల్లంపేట ఫీడర్‌లో నేడు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4.30 వరకు హరితవన కాలనీ, కెఆర్‌సిఆర్ కాలనీ, బ్లాక్ డైమండ్ కాలనీ, ఇందిరా నగర్, రెయిన్‌బో కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని బాచుపల్లి ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు.

## నేడు ఐడిపిఎల్ కార్యాలయం ఎదుట మహాధర్నా

**పేట్‌బషీరాబాద్, నవంబర్ 17, ప్రభాతవార్త :**

కొద్ది నెలలుగా మంజీరా నీటి సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తూ ప్రజలను ఇబ్బందికి గురిచేస్తున్న హెచ్‌ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బి అధికారుల తీరుకు నిరసనగా నేడు(సోమవారం) ఉదయం 10 గంటలకు ఐడిపిఎల్‌లోని వారి కార్యాలయంలో మహాధర్నా కార్యక్రమానికి ఎం.ఎన్.రెడ్డి కాలనీ ఫేస్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు పిలుపునిచ్చారు. ఈ ధర్నా కార్యక్రమానికి చుట్టుపక్కల కాలనీ వాసులు, 132వ డివిజన్ కాలనీ వాసులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా అధ్యక్షులు సంపత్‌గౌడ్ సూదుల కోరారు.

# సంప్రదాయ కళల ఉత్సవాన్ని విజయవంతం చేయాలి

### రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి



మాట్లాడుతున్న రమణాచారి

**నాంపల్లి, నవంబరు 17 ప్రభాతవార్త :** రవీంద్ర భారతిలో సంప్రదాయ కళల ఉత్సవం నిర్వహించి నవతరానికి అందజేయడం శ్లాఘనీయమని రాష్ట్ర ప్రభుత్వ పూర్వసలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి హర్షం వ్యక్తపరిచారు. రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో కిన్నెర ఆర్ట్ థియేటర్స్, కిన్నెర కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో కిన్నెర సంస్థ 47వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని రెడ్‌హిల్స్‌లోని రమణాచారి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కె.వి.రమణాచారి సంస్థ కార్యదర్శి మద్దాళి రఘురామ్, కోశాధికారి సుబ్బారావు తదితరులతో కలిసి ఉత్సవ కరదీపికను ఆవిష్కరించి కార్యక్రమ వివరాలను విశదీకరించారు. ఈ నెల 19 మంగళవారం నుండి 22 శుక్రవారం వరకు సాయంత్రం 5.30 నుండి ఆయా కళాప్రదర్శనలు ప్రారంభమౌతాయన్నారు. డా. కె.వి.రమణాచారి సభాధ్యక్షతన సంప్రదాయ కళల ఉత్సవం ప్రారంభసభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రారంభకులుగా సాంకేతిక సమాచారశాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధరబాబు, విశిష్ట అతిథిగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జీఎం ధారాసింగ్‌నాయక్ తదితరులు విచ్చేస్తారని, సంప్రదాయ కళాప్రదర్శనల్లో గుస్సాడి, కొమ్ముకోయ, జానపద నృత్యప్రదర్శనలు, 20న చిందు యక్షగానం, సీతాకళ్యాణం బుర్రకథ, భక్త ప్రహ్లాద కూచిపూడి యక్షగానం, 21న సుందర కాండ, మైరావణ వధ తోలుబొమ్మలాటలు; 22న అన్నమయ్య, పార్వతీకళ్యాణం హరికథాగానం ప్రదర్శింపబడతాయని వివరించారు. 22న ముగింపు సభకు ముఖ్యఅతిథిగా శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొంటారని; అధికసంఖ్యలో కళాప్రియులు, ప్రేక్షకులు విచ్చేసి సంప్రదాయ కళాప్రదర్శనలను ఆస్వాదించి సంప్రదాయ కళల ఉత్సవాన్ని విజయవంతం చేయాలని డా. కె.వి.రమణాచారి కోరారు.


స్పెషల్ కమిషనర్ నిఖిల్ చక్రవర్తిని కలిసిన టిసిటిఎన్‌జిఓ ప్రతినిధులు

## పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

### టిసిటిఎన్‌జివో ప్రతినిధులు

**గన్‌ఫౌండ్రి, నవంబరు 17 ప్రభాతవార్త:** వాణిజ్య పన్నులశాఖ విభాగంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్పెషల్ కమీషనర్ నిఖిల్ చక్రవర్తిని టి.సి.టి.ఎన్.జి.ఓ ఎస్ సెంట్రల్ అసోసియేషన్‌లోపాటు డివిజన్ల నాయకులు కలిసి వినతిపత్రంతోపాటు పూల మొక్కను అందచేశారు. ఈసందర్భంగా అధ్యక్షులు మహమ్మద్ రహ్మెత్అలీ మాట్లాడుతూ టిజిపిఎస్‌సి గ్రూపు 4 ఫలితాలు త్వరలో విడుదల కాబోతున్నాయని, ప్రస్తుతం డిపార్ట్‌మెంట్‌లో ఉన్న జూనియర్ అసిస్టెంట్,సీనియర్ అసిస్టెంట్‌లకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.అందుకు స్పెషల్ కమీషనర్ నిఖిల్ చక్రవర్తి డిపార్ట్‌మెంట్ ఉన్నతాధికారులతో చర్చించి పదోన్నతులు కల్పించేందుకుగాను కృషి చేస్తానని హామి ఇచ్చినట్లు చెప్పారు.

గోల్-1 : కోకాపేట్‌లో ఈదమ్మ దేవాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు హరిశంకర్, గణేష్, రాముయాదవ్‌లు.

కోకాపేట్‌లో వైభవంగా ప్రారంబమైన "ఈదమ్మ" దేవాలయం

నార్సింగి, నవంబర్ 17 ప్రభాతవార్త : గండిపేట మండలంలోని కోకాపేట్ గ్రామంలో భక్తులకు కొంగుబారంగా మారిన "ఈదమ్మ" అమ్మవారి దేవాలయంను ఆదివారం అంగరంగా వైభవంగా ప్రారంభించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు హరిశంకర్, గణేష్, రాము యాదవ్‌ల నేతృత్వంలో జరిగిన ఈ ఆలయం ప్రారంభోత్సవ వేడుకలు కన్నుల పండువగా సాగాయి. వేద పండితుల మంత్రోచ్చరణలు, మంగళ వాయిద్యాలు, భక్తుల జయ జయ ధ్వనుల మధ్య అమ్మవారి ఆలయంను ప్రారంభించారు. ఉదయం 5.గంటల నుంచి రాత్రి 9.గంటల వరకు కోకాపేట్ ప్రాంతం ఈదమ్మ భక్తిగీతాలాపనతో మారుమ్రోగింది. వందలాది మంది భక్తజనం ఈ ప్రారంభోత్సవ వేడుకలలో పాల్గొని ఈదమ్మ తల్లి కరుణా,కటాక్షాలకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా హరిశంకర్ మాట్లాడుతూ ఈదమ్మ తల్లి ఆలయ ప్రారంభోత్సవం ఘనంగా జరుగడం చాలా సంతృప్తినిచ్చిందన్నారు. సనాతన ధర్మంను ప్రతీ హిందూ సోదరులు పాటించాలని, నిత్యం ఆలయ దర్శనం చేసుకోవాలని, మన బిడ్డలను వెంట తీసుకెళ్లి మన ధర్మం గొప్పతనంను వారికి తెలుపాలని పేర్కొన్నారు. మన ధర్మంను భక్తి,శ్రద్దలతో ఆచరిస్తూనే ఇతరుల ధర్మాలను గౌరవించాలని హరిశంకర్ స్వామి సూచించారు.

## పేదింటి ఆడబిడ్డలకు ఆర్థిక సహాయం

**నార్సింగి, నవంబరు 17 ప్రభాతవార్త:** ఆదివారం ఉదయం పట్టినాగులపల్లి గ్రామానికి చెందిన అల్లం మల్లేష్ కూతురి పెళ్లి కోసం మాజీ సర్పంచ్ గొల్ల స్వరూపనాగేష్‌యాదవ్ రూ.71.వేల ఆర్థిక సహాయం అందచేశారు. ఇంత పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం అందించడం పట్ల అల్లం మల్లేష్ ఆనందం వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా స్వరూప నాగేష్‌యాదవ్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు దశాబ్ద కాలంగా చేస్తున్న ఆర్థిక సహాయం నాకు ఎనలేని సంతృప్తినిస్తుందన్నారు.

## కమిటీ హాల్‌ను ప్రారంభించిన కార్పొరేటర్


కమిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

**కెపిహెచ్‌బి కాలనీ, నవంబరు 17, ప్రభాతవార్త :** 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉజ్జయిని మహంకాళి నగర్‌లో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిటీ హాల్ కాలనీ లోని చిన్నచిన్న ఫంక్షన్లు జరుపుకోవడానికి, సమావేశాలు నిర్వహించుకోవ డానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణగౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, సి.హెచ్.అశోక్, సిరిగిరి రాము, వెంకట్, ఎనుగంటి శ్రీనివాస్, ఆర్.వి.రమణ, కె.పాండు, సైదులు, కె.చంద్రయ్య పాల్గొన్నారు.

**గార్బి షరీఫ్ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్..**

124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని తారక రాం నగర్‌లో మైనార్టీ సీనియర్ నాయకులు సమ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన గార్బీ షరీఫ్ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం అన్నసమారాధన చేశారు.

## పేదలకు వైద్యం అందుబాటులో ఉండాలి: మేయర్

**సరూర్‌నగర్, నవంబరు 17 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్ శ్రీరామ ఎన్‌క్లేవ్‌లో నున్న ఆసుపత్రిలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించుకొని వైద్య శిబిరాన్ని ప్రారంభిం చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేదలకు అందుబాటులో వైద్య సేవలు ఉండాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మర్రి హన్మంత్‌రెడ్డి, నాయకులు బంగారు అశోక్ పాల్గొన్నారు.

## ఘనంగా బ్రాహ్మణ కార్తీక వన సమారాధన

**సరూర్‌నగర్, నవంబరు 17 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ నగర బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వన సమారాధన కార్యక్ర మాన్ని నిర్వహించారు. బడంగ్‌పేట్‌లోని శ్రీకాశీబుగ్గ శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున బ్రాహ్మణ కుటుంబాలు హాజరయ్యాయి. సంఘం అధ్యక్షుడు మంగు రాఘవరావు అధ్యక్షతన జరిగిన కార్తీక వనసమారాధన సందర్భంగా వివిధ కార్యక్రమా లను నిర్వహించారు. ఉదయం జ్యోతి ప్రజ్వలన, గణపతి పూజ, గోపూజ, లలితా సహస్ర నామ పారాయణం నిర్వహించారు. అనంతరం బాలికలు సాంస్కృతిక ప్రదర్శనలు, పెద్దల ఉపన్యాసాలు చేశారు. ఈ సందర్భంగా అన్న ప్రసాద వితరణను జరిపారు. ఈ కార్యక్రమాల్లో పలువురు బ్రాహ్మణ ప్రముఖులు, నాయకులు, బ్రాహ్మణ కుటుంబాలు పాల్గొన్నాయి.



నాగరాజుకు నియామకపు పత్రాన్ని అందజేస్తున్న మహేష్‌కుమార్ తదితరులు

## తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ గ్రేటర్ అధ్యక్షుడిగా మేడి నాగరాజు

**మలక్‌పేట్, నవంబరు 17 ప్రభాతవార్త:** తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ గ్రేటర్ అధ్యక్షుడుగా మేడి నాగరాజు నియమితులయ్యారు. ఈ మేరకు అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కూరెళ్ల మహేష్ కుమార్ నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. మలక్‌పేట్‌లోని రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 22న వరంగల్లో నిర్వహించనున్న విద్యార్థి యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. మహాసభను విజయవంతం చేయడంలో భాగంగా విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో విశేష కృషిచేస్తున్న మేడి నాగరాజును అధ్యక్షుడిగా నియమించడం జరిగిందన్నారు. మెస్ చార్జీలను రూ. 4వేలకు పెంచాలని, సంక్షేమ హాస్టళ్లకు స్వంత భవనాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హలో వద్యార్థి...చలో వరంగల్ కార్యక్రమానికి వేలాది మంది విద్యార్థులు కదలిరావాలని కోరారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామన్నారు. అసోసియేషన్ గ్రేటర్ అధ్యక్షుడిగా నియమితులైన మేడినాగరాజు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. విద్యార్థి యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం యుద్ధభేరి మహాసభ పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ల ఉదయ్, జిట్టు, ఉదయ్, భానుచందర్, శ్రవన్‌కుమార్, విజయ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోకాపేట్‌లో వైభవంగా ప్రారంబమైన ఈదమ్మ దేవాలయం


ఈదమ్మ దేవాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**నార్సింగి, నవంబరు 17 ప్రభాతవార్త:** గండిపేట మండల కోకాపేట్ గ్రామంలో ఈదమ్మ అమ్మవారి దేవాలయాన్ని ఆదివారం వైభవంగా ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకులు హరిశంకర్, గణేష్, రాముయాదవ్ నేతృత్వంలో జరిగిన ఈ ఆలయం ప్రారంభోత్సవ వేడుకలు కనుల పండువగా సాగాయి. వేద పండితుల మంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాలు, భక్తుల జయజయ ధ్వనుల మధ్య అమ్మవారి ఆలయాన్ని ప్రారంభించారు. ఉదయం 5గంటల నుంచి రాత్రి 9గంటల వరకు కోకాపేట్ ప్రాంతం ఈదమ్మ భక్తిగీతాలాపనతో మార్మోగింది. ఈ సందర్భంగా హరిశంకర్ మాట్లాడుతూ ఈదమ్మ తల్లి ఆలయ ప్రారంభోత్సవం ఘనంగా జరుగడం చాలా సంతృప్తినిచ్చిందన్నారు.

## ట్రీ కటింగ్.. సరే .. కొమ్మలు తొలగించరా...?

**ఉప్పల్, నవంబరు 17 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని ఉప్పల్, రామంతాపూర్, హబ్సిగూడ, చిలుకానగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ అధికారులు ట్రీకటింగ్ పేరుతో విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగిస్తున్నారు. గత కొద్ది రోజులుగా ప్రాంతాల వారిగా విద్యుత్ అధికారులు ఈ పని చేపట్టారు. అయితే చాలా చోట్ల చెట్టు కొమ్మలు కొట్టిన తర్వాత నెలల తరబడి తొలగించడం లేదు. దీంతో రోడ్ల పక్కన ఇవి పడి ఉంటున్నాయి. కొన్ని చోట్ల చెట్టు కొమ్మలు వాహనదారులకు తగిలి ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. విద్యుత్ అధికారులు కాంట్రాక్టర్లతో పనులు చేయించి వీటిని తొలగించకపోవడం వల్ల సమస్యలు వస్తున్నాయని, దీనిపై ఉన్నతాధికారులకు పిర్యాదు చేసినా స్పందించడం లేదని పలువురు పేర్కొంటున్నారు. ఉప్పల్ బ్యాంక్ కాలనీ, అన్నపూర్ణనగర్, రామంతాపూర్ దేవేందర్‌నగర్ తదితర ప్రాంతాల్లో నెలల తరబడి చెట్టు కొమ్మలు రోడ్డు పక్కన పడి ఉన్నాయని, దీనిపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## కార్యసిద్ది గణపతి విగ్రహ ప్రతిష్ఠాపన

**నిజాంపేట్, నవంబరు 17, ప్రభాతవార్త :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి దేవి హోమ్స్ నందు నూతనంగా నిర్మించిన కార్యసిద్ది గణపతి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజులు ముఖ్యఅతిథులుగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యసిద్ధి గణపతిని కొలవడం ద్వారా చేపట్టిన పనులలో విజయం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ ఎన్ఎంసి అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, జిహెచ్ఎంసికి చెందిన నాయకులు, స్థానిక నాయకులు, దేవి హోమ్స్ కమ్యూనిటీ సభ్యులు సందీప్‌గౌడ్, ప్రకాష్‌రెడ్డి, రాజ్‌కుమార్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.


గణపతి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద

## కోలాహలంగా ఆర్యవైశ్య కార్తీక వనభోజనాలు

**కుత్బుల్లాపూర్, నవంబరు 17 ప్రభాతవార్త :** చింతల్ కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య సంఘ కార్తీకమాస వనభోజనాలు కోలాహలంగా జరిగాయి. చింతల్ కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు బండారు వరప్రసాద్ గుప్తా, ఉమాశంకర్‌గుప్తా నాయకత్వంలో ఆదివారం నల్లగుట్ట లక్ష్మీనర్సింహ స్వామి దేవాలయ ప్రాంగణంలో కోలాటాలు, దాండియా, నృత్యాల మధ్య జరిగింది. వైశ్యుల కులదైవమైన శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ మాత చిత్రపటాలకు పూజలు నిర్వహించి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చింతల్ కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య సంఘ కోశాధికారి బూర్గు వెంకటేశంగుప్తా, ఉపాధ్యక్షులు పోలా రమేశ్‌గుప్తా, మునుగోటి వెంకటేశ్, కృష్ణమూర్తిగుప్తా, అయిత శ్రీనివాస్‌గుప్తా, బూర్గు సంతోశ్‌గుప్తా, వి.ఎస్. సంతోశ్‌కుమార్, రాఘవేంద్ర బోర్‌వెల్స్ రమణ, వాసవిక్లబ్ బుచ్చిరాములు గుప్తా, శేఖర్‌గుప్తా, నందు గుప్తా, జూలూరు వీరేందర్‌గుప్తా, జూలూరు విజయ్ గుప్తా, ఆర్యవైశ్య మహిళా ప్రతినిధులు విజయ, గిరిజ, మానస, నాగరాణి, సింధు,ఆర్శిత తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్‌పై కుట్రలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**గోషామహల్, నవంబరు 17 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా, బిఆర్ఎస్ కార్యానిర్వాహక అధ్యక్షులు కెటిఆర్‌ను రాజకీయంగా ఎదుర్కొలేక కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు గడ్డం ఆశీష్‌కుమార్‌యాదవ్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డిపైన హైదరాబాద్ సిసిఎస్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. కెటిఆర్ పోటోలు మార్ఫింగ్ చేసి అసత్య ప్రచారం, వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ ట్విట్టర్ అకౌంట్‌లో పోస్ట్‌చేసి పైశాచిక ఆనందం పొందుతున్న ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజకీయ విమర్శలు ఎవరైనా చేయవచ్చునని, కాని వ్యక్తిగత ఆరోపణలు చేయడం ఎంత వరకు సమంజసమన్నారు.కెటిఆర్‌ను సూటిగా ఎదుర్కొనే ధమ్ము,ధైర్యం లేక సోషల్ మీడియాలో ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని సిసిఎస్ ఎస్.హెచ్‌కు ఫిర్యాదుచేసినట్లు చెప్పారు. వ్యక్తి దూషణలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఫిర్యాదు చేసిన వారిలో బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌యాదవ్, జాంబాగ్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, శైలేష్‌కురుమ, ప్రదీఫ్‌రాజ్, అనిల్, శేఖర్, పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో 'వావ్ ఉమెన్ ఆన్‌వీల్స్ ట్రెజర్ హాంట్'

**అఫ్జల్‌గంజ్, నవంబరు 17 ప్రభాతవార్త:** మహిళాలపై జరిగే అఘాయిత్యాలను అరికటేందుకు హైదరాబాద్‌లో వావ్ ఉమెన్స్ ఆన్ వీల్స్ ట్రెజర్ హాంట్ కార్యక్రమం జరిగింది. జితోలేడీస్ వింగ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 50 జట్లు పాల్గొన్నాయి. అబిడ్స్‌లోని సెయింట్ జార్జ్ గ్రామర్ స్కూల్‌నుంచి ప్రారంభమైన నగరంలో పలు ప్రాంతాల్లో తిరుగుతూ సికింద్రాబాద్ క్లబ్‌లో ముగిసింది. మహిళా సాధికారత, మహిళలపై హింసను నిర్మూలించడం ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి ఈ ట్రెజర్ హాంట్ రూపొందించినట్లు నిర్వాహకులు వెల్లడించారు. అవగాహన ప్రచారం చేయడం, హింసకు వ్యతిరేకంగా చర్యలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. మహిళాల కోసం సురక్షితమైన, సాధికారత కలిగిన సమాజాన్ని రూపొందించేందుకుగాను తాము ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళాల భద్రత సాధికారతతోపాటు హింస రహిత సమాజాన్ని సృష్టించే దిశగా ఒక అడుగు వేసినట్లు పేర్కొన్నారు. సమాజంలో బాలికలు, మహిళలపై జరుగుతున్న దాడులు,అత్యాచారాల చిత్రపటాలను కార్లపై ప్రదర్శిస్తూ అఘాయిత్యాలపై నృత్యరూపంగా ప్రజలకు అవగాహన కల్పించారు.

గణపతి ఆరాధనతో కార్యసిద్ధి లభిస్తుంది : ఎమ్మెల్యే వివేకానంద

## మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు


కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు

**ఉప్పల్, నవంబరు 17 ప్రభాతవార్త :**

ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం శ్రీ గీతికా కూచిపూడి డాన్స్ అకాడమీ నాట్య గురువు లక్ష్మి అనంతకృష్ణ శిష్య బృందం ఆధ్వర్యంలో కూచిపూడి, జానపద నృత్యాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాగణపతిమ్, చంద్రచూడా, ఆనంద తాండవం, గంధము పూయరుగా,అష్టపది రాసలీల, సరస్వతి స్తుతి, అన్నమాచార్య కీర్తనలు, లక్ష్మిస్తుతి,శివస్తుతి, తిల్లాన, గణేశా తాండవం, శాస్త్రీయ నృత్యాలు,నసపల్లే ముల్లతోట, కాళ్ల గజ్జెలు, గల్‌గల్ సప్పులా తదితర అంశాలను జానపద నృత్యాలను కళాకారులు మోక్షిత్, కృతిక, అకాంక్ష, వింధ్య, సాత్విక, సాన్విక, అధ్య, చైత్రిక, స్ఫూర్తి, కీర్తన, అనన్య, హాసిని, తదితరులు ప్రదర్శించి మెప్పించారు. ఆదివారం సెలవు దినం కావడంతో సందర్శకుల నుంచి మంచి స్పందన వచ్చిందని నిర్వహకులు తెలిపారు.

## గుర్తు తెలియని వృద్ధురాలి మృతి

**చార్మినార్, నవంబరు 17 ప్రభాతవార్త :**

గుర్తు తెలియని డబ్బై సంవత్సరాలు వయస్సు గల ఓ వృద్ధురాలు మృతి చెందిన సంఘటన కామాటిపుర పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ కమల్ కుమార్ కథనం ప్రకారం... ఈ నెల 12వ తేదీన పాతబస్తీ పురానాపూల్ శ్మశానవాటిక వద్ద గుర్తు తెలియని 65 నుంచి 70 సంవత్సరాలు వయస్సు గల వృద్ధురాలు కొన ఊపిరితో పడి ఉంది.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకని వృద్ధురాలిని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.అప్పటికే వృద్ధురాలు మృతి చెందినట్లు డాక్టర్లు ధృకరించారు.వృద్ధురాలి మృతదేహాన్ని ఉస్మానియా మార్చురిలో భద్ర పరిచారు.గుర్తు తెలియని వృద్ధురాలు శరీరంపై పింక్ కలర్ చీర ఉంది. హిందువు అయి ఉండ వచ్చునని పోలీసులు భావిస్తున్నారు.ఈ కేసును కామాటిపుర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## వ్యక్తి ఆత్మహత్య

**ముషీరాబాద్, నవంబర్ 17, ప్రభాతవార్త:** ఆరోగ్య సమస్యలతో డిప్రెషన్‌కి గురైన వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌ఓ డి.రాజు తెలిపిన వివరాల ప్రకారం సీసీ నగర్ నివసించే బొల్లంపల్లి హరిబాబు (52) కు భార్య కళ్యాణి, శరత్ అనే కుమారుడు, కళ్యాణి అనే కుమార్తె ఉన్నారు. గత కొంత కాలంగా హరిబాబు అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నాడు. అనారోగ్య సమస్యతో మానసికంగా కృంగి పోయిన హరిబాబు పురుగుల మంది సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతనిని గాంధీ హాస్పటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

## ఎంజీ రోడ్డులో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**బేగంపేట నవంబరు 17,ప్రభాతవార్త :** మహంకాళీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎంజీ రోడ్డు శ్రీకృష్ణ టైర్స్ ఎదుట ఒక వ్యక్తి అపస్మారకస్థితిలో పడి ఉండటాన్ని గమనించినవారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆ వ్యక్తిని పరిశీలించగా అతను అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. ఈ సంఘటనపై కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు... ఈ నెల 16వ తేదీన ఒంటి గంట సమయంలో పెట్రోలింగ్ సిబ్బందికి శ్రీకృష్ణ టైర్స్ ఎంజీ రోడ్డులో ఓ వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడంటూ సమాచారం వచ్చింది.అతన్ని పరిశీలించగా అప్పటికే అతను మృతి చెందిఉన్నాడన్నారు.స్థానికంగా విచారిస్తే అతన్ని ఎవరూ గుర్తించలేదన్నారు.మృతుని వయసు 48నుంచి 50సంవత్సరాలు ఉంటుందని,ఎత్తు 5.5అడుగులు,వంటిపై లేత గోధుమ రంగు గీతల చొక్కా,క్రీమ్ కలర్ ఫ్యాంట్ నీలం తెలుపు రంగు టవల్ ఉందని,నల్లని జుట్టు తెలుపు గడ్డం,కళ్లు మూసి నోరు తెరిచి ఉందని,ఎడమ కంటి కింద ఒక పుట్టుమచ్చ ఉందన్నారు.ఇతను బెగ్గరా లేక ఎవరు అన్న వివరాలు తెలియలేదని,మృతుని గుర్తించిన వారు సమాచారం కోసం మహంకాళీ పోలీసు స్టేషన్ లో సంప్రదించాలని ఏఎస్సై అహ్మద్ షరీఫ్ తెలియజేసారు.